# వయో వృద్ధుల సంక్షేమం కోసం కృషి




2లో.. వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 28, సెప్టెంబర్ 2024 16 పేజీలు




2 లో..

హైడ్రా రావాలని కోరుకుంటున్న ప్రజలు

వందల ఎకరాలు, చెరువులు గుట్టలు మాయం

పెట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా భూకబ్జాదారులు

# ఓరుగల్లులో హైడ్రా ప్రకంపనలు




**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** హైదరాబాద్ రాజదాని తర్వాత పాలకులు రెండో రాజదానిగా పిలువబడటమే కాకుండా అతి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మకమై ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో గత బిఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో భూబకాసురులు, మైనింగ్ మాఫియా పేట్రేగిపోయారు. ప్రభుత్వ అసైన్డ్ చెరువు శిఖం భూములతో పాటు దేవాదాయ శాఖ భూములు నగరంతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ, మండల, గ్రామాల్లో సైతం ప్రభుత్వ అసైన్డ్ సాగు భూములతో పాటు గొలుసుకట్టు చెరువులను సైతం రికార్డులలో ఎక్కించుకొని ధరణిలో నమోదు చేసుకొని పట్టాపాస్‌బుక్కులు పొంది...

# వరంగల్‌లో హైడ్రా తాకిడి...

## బంధం చెరువులో ఆక్రమణల కింద 1630మందికి నోటీసులు

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త:**
హైదరాబాద్ తర్వాత వరంగల్ జిల్లా కేంద్రం బాగా అభివృద్ధి చెందింది. అదే తరహాలో ఇక్కడ కూడా చెరువులు, నాలాలు, వదలకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు జరిగాయి. సర్వేనెంబర్ 27 బంధం చెరువులో అక్రమ నిర్మాణాలను బల్దియా అధికారులు నోటిసులు జారీ చేశారు. హన్మకొండ, కాజీపేట ప్రాంతానికి చెందిన బంధం చెరువులో గత పది సంవత్సరాలుగా కట్టడాలు జరుగు తున్నాయి.


GREATER WARANGAL MUNICIPAL CORPORATION
KAZIPET CIRCLE - II

2లో..

# అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన నిందితుల అరెస్ట్

- అటవీ శాఖ అధికారులపై సుజిత్ రెడ్డి గ్యాంగ్ దాడి..
- తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన అటవీ శాఖ ఉద్యోగులు..
- డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవేణి ఫిర్యాదుతో కేసు నమోదు...
- అటవీ శాఖ అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన... ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...
- ప్రభుత్వ అధికారులపై దాడి చేస్తే పీడీ యాక్ట్ రౌడీ షీట్ నమోదు చేస్తామన్న జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్.

2 లో..

**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త :** అధికారంలో అయిన వాళ్ళు ఉన్నారన్న అహంకారమా...మంది మార్భలంతో పాటు... మనీ మస్తుగా ఉందన్న మదమెక్కిన తలపొగరా... వెరసి కారడవిలో తమ అక్రమాలను అడ్డుకున్నారన్న అక్కసుతో అటవీ అధికారుల హత్యాయత్నానికి ప్రయత్నించిన సుజిత్ రెడ్డి గ్యాంగ్ కటకటాల పాలైంది... తాము చేసే తప్పును ప్రశ్నిస్తున్నారన్న నెపంతో అటవీశాఖ అధికారులపై దాడికి దిగిన సంఘటన జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది.







# జనగామ జిల్లాలో ఏసీబీ ట్రాప్..

ఏసీబీదాడుల్లో పట్టుబడిన ఆర్ అండ్ బి ఈఈ, టెక్నికల్ ఆఫీసర్

ఎన్‌ఓసీ కోసం లంచం డిమాండ్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రభుత్వం వారు పనిచేస్తున్నందుకు ఇచ్చే జీతాలు సరిపోలేదన్నట్టుగా వారు చేసే ప్రతీ పనికీ లంచం డిమాండ్ చేస్తూ ప్రజల జేబులు గుల్ల చేస్తూనే ఉన్నారు లంచగొండి అధికారులు... జనగామ జిల్లాలో ఎన్‌ఓసీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు గాను లంచం డిమాండ్ చేసి చివరకు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన సంఘటన శుక్రవారం నెలకొంది..

2 లో..

# ఓరుగల్లులో హైడ్రా ప్రకంపణలు





మొదటిపేజీ తరువాయి

రైతు బందు పొందటమే కాకుండా గుట్టలను గుట్టుక్కున మింగేశారు. రాజకీయ పలుకబడి ఉన్న మండల స్థాయి నేతలతో పాటు గత బీఆర్ఎస్ మంత్రుల, ఎమ్మెల్యేల అనుచరులు భూ బకాసురులుగా మారి వందల కోట్ల భూములను మింగేశారని వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైడ్రా సంస్థకు స్వతంత్ర్య ప్రతిపత్తిని కల్పిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ కమిషన్‌కు రంగనాథన్‌ను నియమించి హైదారాబాద్ నగరంలో చెరువులపై ఉన్న నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడమే కాకుండా వందల ఎకరాల ప్రభుత్వ చెరువు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. హైడ్రాకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి మద్దతు పెరుగుతుండటంతో హైడ్రా లాంటి సంస్థ వరంగల్‌కు 'వైడ్రా'ను ఏర్పాటు చేసి నగరంలో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కబ్జాకు గురైన చెరువు శిఖం భూములను, ప్రభుత్వ అసైన్డ్ భూములను, మైనింగ్ మాఫియా మింగిన గుట్టలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కబ్జాదారులపై తగు చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నగరంలో ప్రధానంగా వడ్డెపల్లి చెరువు కబ్జాకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ప్రాచీణ పేరొందిన భద్రకాళి చెరువు భూములను సైతం గులాబీ లీడర్లు మింగేశారు. ఫ్లాట్లుగా చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టడమే కాకుండా వందల కోట్లకు అదిపతులయ్యారని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలను సైతం వదలకుండా చెరువులను కబ్జాచేసి, గుట్టలను కబ్జాచేసి మైనింగ్ మాఫియా, క్రషర్‌లను ఏర్పాటు చేసుకొని సహజ వనరులను విద్వంసం చేస్తూ గ్రామీణ ప్రాంత రైతుల పచ్చని పొలాలను నాశనం చేస్తున్నప్పటికి మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి ఓరుగల్లుకు వైడ్రాను ఏర్పాటు చేసి ప్రభుత్వ గుట్టలను, భూములను మింగిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకొని చెరువులను, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# అటవీ శాఖ అధికారులపై దాడి చేసిన నిందితుల అరెస్ట్..



మొదటిపేజీ తరువాయి

విషయం పూర్వాపరాలలోకి వెళితే ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో 26.09.2024 రాత్రి 11:26 గంటలకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గంగారాం ప్రాంత అధికారి రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు అటవీ భూములను ఆక్రమించే దురుద్దేశంతో జెసిబి ద్వారా రిజర్వ్ ఫారెస్ట్ లోని చెట్లని నరుకుతున్నారనే సమాచారంతో స్థానిక కామారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుమన్, దామరవాయి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్ర, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎట్టి శ్రీను డ్రైవర్ రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని వారిని, అటవీని ధ్వంసం చేస్తున్న వ్యక్తులను వెంబడించగా తాడ్వాయి గ్రామానికి చెందిన సుజిత్ రెడ్డి,గంటా శశిధర్ అలియాస్ చింటూ పాండవుల, సాయి పాండవుల, శ్రీకాంత్ మాదరి అను వ్యక్తులు అటవీ శాఖ అధికారులపై దాడికి దిగి,దూషిస్తూ జాకీ రాడ్, కట్టెలతో, రాళ్లతో దాడికి దిగి విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ అధికారులను తీవ్రంగా గాయపరిచారు.ఈ ఘటనతో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వెంటనే విచారణ చేపట్టి పై నిందితులను శుక్రవారం సాయంత్రం కటాపూర్ క్రాస్ వద్ద అరెస్టు చేసి,విచారణ అనంతరం కోర్టులో హాజరు హాజరు పరుస్తారని తెలిసింది.

### అటవీ శాఖ అధికారులపై జరిగిన దాడిని ఖండించిన... ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి...



వలస గిరిజనేతరుల దాడులతో ఆదివాసీలు నిత్యం భయాందోళనలకు గురి అవుతున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. ఈ ఘటనను ఆయన శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా ఖండించారు. తాడ్వాయి మండలంలోని దామరవాయి అడవుల్లో విధుల్లో ఉన్న ఫారెస్ట్ అధికారి పైన గిరిజనేతరుడు దాడి చేయడాన్ని నర్సింహా మూర్తి తీవ్రంగా ఖండించారు.ఆదివాసీల పైన దాడులు నిత్య కృత్యం అవుతున్నాయని అన్నారు. అర్ధరాత్రి భారీ యంత్రాలతో దట్టమైన అడవులను తొలిగిస్తూ ఉండగా అడ్డు వచ్చిన సోలం శరత్ పైన ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసిన సుజిత్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో దుండగుల చేత అత్యంత దారుణంగా దాడి చేయబడిన సోలం శరత్ కి మెరుగైన చికిత్స అందించాలని అన్నారు. ప్రభుత్వం దోషిని శిక్షించడంలో చిత్త శుద్ధితో వ్యవహరించాలని కోరినారు. సుజిత్ రెడ్డి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినప్పటికి రెవిన్యూ అధికారులు ఎందుకు అతని పైన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీ మహిళల పైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని ఆదివాసీలకు కనీస రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీ ఉద్యోగి పైన జరిగిన దాడికి ప్రభుత్వం బాధ్యత వహించాలి అని అన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీల పైన జరిగే వరుస దాడులకు ప్రభుత్వ ఉదాసీనత వైఖరే ప్రధాన కారణం అన్నారు.ఇది ఆదివాసీ సమాజం పైన జరిగిన దాడిగా అభివర్ణించారు. వలస నిరోధక చట్టానికి విరుద్ధంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లోకి వచ్చిన వలస వాదులను తక్షణమే మైదాన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. వలస వాదుల కారణంగా ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు విచ్చిన్నం అవుతున్నాయని, గిరిజన ప్రాంత సంపద మొత్తం కొల్లగొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



### ప్రభుత్వ అధికారులపై దాడి చేస్తే పీడీ యాక్ట్ రౌడీ షీట్ నమోదు చేస్తామన్న జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్.



విధులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల మీద దాడి చేసినా ప్రభుత్వ అధికారుల విధులను అడ్డగించినా అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లో నిందితుల చర్యలను ఉపేక్షించేది లేదని వారిపై రౌడీషీట్ పీడీ యాక్ట్ సైతం విధింప చేస్తామని హెచ్చరించారు.

## సోషియాలజీ విభాగంలో జాతీయ సెమినార్ బ్రోచర్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో నవంబరు 28,29తేదీల్లో గ్లోబలైజేషన్, డెవలప్‌మెంట్, సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ మ్యాపింగ్ ది ట్రాజెక్టరీస్ ఆఫ్ సోషల్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ప్రాసెస్ ఇన్ కాంటెంపరరీ ఇండియా అనే అంశంపై రెండురోజుల జాతీయ సెమినార్ సంబంధించిన బ్రోచర్‌ని రిజిస్ట్రార్ ప్రొ.పి.మల్లారెడ్డి శుక్రవారం విడుదల చేశారు. పూర్తి వివరాలు సెమినార్ బ్రోచర్ యూనివర్శిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని సెమినార్ డైరెక్టర్ ఆచార్య టి.శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ప్రొ.టి.మనోహర్, డా.చిర్రరాజు, డా.కుంట ఐలయ్య, డా.మారోజు స్వర్ణలత, డా.పి.రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ నిర్వహించాలని రిజిస్ట్రార్‌కు వినతి

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

ప్రతీ సంవత్సరం లాగానే ఈసంవత్సరం కూడా కేయూ మహిళా ఉద్యోగినిల నేతృత్వంలో కాంపస్ బతుకమ్మ సంబరాలు నిర్వహించాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగినిలు డా.ఎస్.సుజాత, వి.హేమరాణి, బి.కృష్ణవేణి, బి.సృజన, బి.కల్పన వినతిపత్రం అందచేశారు.

# వయో వృద్ధుల సంక్షేమం కోసం కృషి

**తల్లిదండ్రులు భారం కాదు బాధ్యత**

**వరంగల్ కలెక్టర్ డా.సత్యశారద**

**జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్**

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం (అక్టోబర్ 01) సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మ మైదాన్ కూడలి వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులను భారంగా కాకుండా బాధ్యతగా చూడాలని అన్నారు. ముఖ్యంగా వారి సంక్షేమం కోసం సంబంధిత విభాగాల అధికారులు ప్రత్యేక కృషి చేయాలని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత వారి పిల్లలదే అని, వారి ఆర్యోగం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, వరంగల్, వర్ధన్నపేట సిడిపిఓలు, సూపర్ వైజర్‌లు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అరుణాదవివి, హేమలత, ఎఫ్ఆర్ఓ అనిరుధ్ యాదవ్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వయోవృద్ధుల కమిటీ సభ్యులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో ఏసీబీ ట్రాప్..

మొదటిపేజీ తరువాయి

సంఘటనకు సంబంధించి ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి... జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం బండ్లగూడ గ్రామానికి చెందిన ఎక్స్ సర్వీస్‌మ్యాన్ చిర్ర సత్యపాల్‌రెడ్డి తన పెట్రోల్‌బంకు రోడ్డు క్లియరెన్స్ కు ఎన్ఓసీ కోసం జనగామ జిల్లా ఆర్ అండ్ బి ఈఈ (ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్) చిలకపాటి హుస్సేన్‌ను ఆశ్రయించారు. దీంతో ఎన్ఓసీ ఇచ్చేందుకు గాను రూ.17వేలు లంచం డిమాండ్ చేయడంతో చేసేదేమీ లేక సత్యపాల్‌రెడ్డి వరంగల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతోపక్కా ప్రణాళికా ప్రకారం.. శుక్రవారం జనగామ జిల్లాకేంద్రమైన కలెక్టరేట్‌లోని ఆర్ అండ్ బి కార్యాలయంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ చిలకపాటి హుస్సేన్ రూ.12వేలు, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ రవీందర్‌కు రూ.2వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా వారిని పట్టుకున్నారు. దీంతో కలెక్టరేట్‌లో ఏసీబీ అధికారుల దాడులు జరగడంతో ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపాయి. ఈసందర్భంగా లంచంతీసుకుంటు పట్టుబడిన వారిని అదుపులోకి తీసుకుని వారినుంచి డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అనంతరం ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని వారు కోరారు.

# వరంగల్‌లో హైడ్రా తాకిడి...

మొదటిపేజీ తరువాయి

ఇటీవల కాలంలో స్థానిక జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇచ్చారు. విషయం తెలుసుకున్న నగరవాసులు భయభ్రాంతులకు గురిచేసింది. ఎవరి ఇల్లు ఇక్కడ నిర్మాణం చేపట్టారు. అనే మీ మాంస నగర ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా స్థానిక కార్పొరేట్ కాలేజ్ ఎఫ్‌టిఎల్‌జోన్‌లోనే నిర్మాణాలు చేపట్టారని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. నోటిసులు 1630 మందికి అందజేశాం- అసిస్టెంట్ కమీషనర్ రవీందర్ గత నెలరోజులుగా బంధం చెరువులో అక్రమ నిర్మాణాలపై 1630నోటిసులు ఇచ్చామని వరంగల్ జిడబ్లుఎంసి అసిస్టెంట్ కమీషనర్ రవీందర్ తెలిపారు. అందరి వివరాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన తెలిపారు. నోటీసులకు స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరిస్తున్నట్లు తెలిపారు.

# జననీ సీడ్స్ వారి పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

**నడకూడ,ప్రభాతవార్త:**

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలోని రైతు పంట చేనులో జననీ సీడ్స్ వారి సర్కార్ బిజి ప్రత్తి విత్తన రైతు క్షేత్ర ప్రదర్శన జరిగింది.సీడ్స్ జోనల్ మేనేజర్ కోటేశ్వర్‌రావు పాల్గొనగా ఈ ప్రదర్శనకు మండలంలోని వివిద గ్రామాల నుండి సుమారు 400 నుండి 450 మంది రైతులకు పైగా పాల్గొని సర్కార్ బిజి పత్తి విత్తనాన్ని సందర్శించారు.వర్షాలు ఎక్కువ గా ఉన్నప్పటికీ సర్కార్ విత్తనం బాగుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. జోనల్ మేనేజర్ కోటేశ్వర్‌రావు పత్త విత్తనంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజరు వాస శంకర్‌రావు,ఏరియా మేనేజర్ గొడిశాల రంజిత్‌కుమార్,కంపనీ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక సమగ్రాభివృద్ధి చెందాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాలలో రాణించడంతో పాటు ఆర్థిక సమగ్రాభివృద్ధి చెందాలని స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మదర్‌థెరిస్సా మహిళ మండల సమాఖ్య 15వ వార్షికోత్సవ సమావేశం అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ ప్రతి మహిళా స్వయం ఉపాధి పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. స్వచ్ఛందంగా గ్రామైక్య సంఘాలు ఏకమై కుటీర పరిశ్రమలను నెలకొల్పుకొని ఆర్థిక స్వాలంభన దశగా ముందుకు సాగుతూ సమాజంలో సుస్థిర స్థానం పొందాలని ఆయన సూచించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న మహిళా శక్తి పనులను త్వరితగతిన పూర్తి



చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఎంపిడివో నర్సింహమూర్తి మాట్లాడుతూ ప్రతి గ్రామ స్వచ్ఛత కోసం ఎప్పటికప్పుడు ఎవరింట్లో వారు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా మహిళా మనులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు సంఘటితమై పర్యావరణ సమతౌల్యత, సాధించాలంటే, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే అది మహిళా మనులతోనే సాధ్యమవుతుందని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ పేదరిక నిర్మూళన మదర్‌థెరిస్సా మండల సమాఖ్య వార్షిక మహాసభలో గత సంవత్సరం నుండి నేటి వరకు జరిగిన కార్యక్రమాలపై ప్రగతి నివేదికను ఏపీఎం సునీత చదివి వివరించారు. ఈ నేపథ్యంలో అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన వచ్చే విధంగా చూడాలని ఎంపిడివోను ఆమె కోరారు. దీనిపై స్పందించిన ఎంపిడివో ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటు పెండింగ్ బిల్లులను వచ్చే విధంగా చొరవ తీసుకుంటామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్యోతి, మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి ఏపీవో వెంకటనారాయణ, సీసీ పద్మ, కవిత, పాలక మండలి కార్యదర్శి కనకం అనూష, కోశాధికారి మద్దబోయిన రమ, ఆయా గ్రామాల వీవో అధ్యక్షురాల్లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ అధికారిని కలిసిన అసోసియేషన్ కమిటీ

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా వ్యవసాయాధికారి అనురాధను నల్లబెల్లి మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కమిటీ శుక్ర వారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా అధికారిని కలిసిన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాసం మదన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలబోకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపు యజమానులు తప్పనిసరిగా స్టాకు బోర్డులు, రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని ఆమె ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువుల బస్తాలకు, ఫెస్టిసైడ్ మదులకు సంబంధించిన రశీదులు అన్నదాతలకు అందజేయాలన్నారు. బయో మందుల వాడకం నిషేదింపబడినదని ఎవరైనా సంబంధిత శాఖ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి బయో మందులను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి షాపు అనుమతులను రద్దు చేయాల్సి ఉంటుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శశికాంత్, కార్యదర్శి హైమద్, కోశాధికారి మామిండ్ల శ్రీనివాస్, సభ్యులు గోనె వీరస్వామి, శివనాత్రి శ్రీనివాస్, గంప కేదారి, తిప్పని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువ టూరిజం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యటక దినోత్సవ సదస్సు

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త




యువ టూరిజం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యటక దినోత్సవ సదస్సు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన మాట్లాడుతూ మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల వివిధ పర్యాటక వారసత్వ సంపద ప్రదేశాలపైనా వరంగల్ కోట వేయిస్తాంబాల గుడి, రామప్ప, లక్నవరం, పాకాల, భీముని జలపాతం, పాండవుల గుట్టలు మొదలైన చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించి సంరక్షించి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తద్వారా పర్యాటక రంగాన్నీ అభివృద్ధి చేసి ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చుకోవాలని కోరారు. రాష్ట్రస్థాయిలో వరంగల్ జిల్లా యువ టూరిజం క్లబ్‌ల ఏర్పాటులో ద్వితీయ స్థానం సాధించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర ఆచార్యులు డా.ఎం.రాంబాబు, కళాశాల యువ టూరిజం క్లబ్ ఆర్గనైజర్ ఆర్.మాధవి, అకడమిక్ కో ఆర్డినేటర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రెటరీ డా.ఎం.సోమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.కమలాకర్, అధ్యాపకులు ఎంఎంకె రహిముద్దిన్, రాజేరు, రజిత, రుద్రాణి, గాయత్రి, పూర్ణచందర్, వీరన్న, గ్లోరి, నిజాము, భార్గవి, రాకేష్, లక్ష్మి, అనిత, దేవేందర్, శ్రీధర్, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ హాస్పిటల్ దోపిడికి సహకరిస్తున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓను సస్పెండ్ చేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో కొన్ని ప్రైవేట్ హాస్పటల్లో చేస్తున్న దోపిడిని అరికట్టాలని ఆసుపత్రుల దోపిడికి సహకరిస్తున్న డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓను సస్పెండ్ చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలు పాటించకుండా ధనార్జన ధ్యేయంగా పనిచేస్తున్నాయని,వైద్యం కోసం హాస్పిటల్‌కి వచ్చిన పెషెంట్లని నిలువు దోపిడి చేస్తున్నారని ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు,స్కానింగ్,అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.ఫీజుల వివరాలు నోటీస్ బోర్డుల్లో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని కొన్ని హాస్పిటల్‌లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికి ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, పట్టణ నాయకులు దాసరి నరేష్, జగన్నాథం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని స్థానిక ఆచార్య కళాశాలలో 26 సెప్టెంబర్ 2024న తెలంగాణ వీర వనారి చిట్యాల ఐలమ్మ జయంతి పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అనంతరం కామారెడ్డి కాంగ్రెస్ డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్ వాగ్దానం చేసిన కుల జనగణన చేపట్టి తెలంగాణ బీసీల జనాభా శాతం ఆధారంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు గతంలో మాదిరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ సంక్షేమ సంఘం నాయకులు సోల్తి సారయ్య అధ్యక్షత వహించగా నరేందర్ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ హాజరు కాగా సోషల్ థింకర్స్ ఫోర్ నాయకులు పెండెం భాస్కర్, జీజుల సాగర్, రఘుపతి, సాంబారాతి మల్లేశం, సంఘాల శ్రీకృష్ణ, బీసీ సంఘాల నుండి గిరిగాని శ్రీనివాస్, రాజు యాదవ్, రాంబాబు గౌడ్, మద్దుంగుల సంపత్, మచ్చిక రాజు, శీలం వీరన్న, ఆబోదు రాజు, మదు చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రఘునాథపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలకేంద్రానికి చెందిన గండికోట రాజశేఖర్ ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని నిడిగొండ వాగునుంచి ట్రాక్టర్‌లో ఇసుక నింపుకొని మండలకేంద్రానికి వస్తుండగా వాహనాలు తనిఖీలో భాగంగా ఇసుకతో వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి ఇసుకకు సంబంధించిన అనుమతులను చూపాలని పోలీసులు తెలుపగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

తరిగొప్పుల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :



రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సీఐ అబ్బయ్య తెలిపారు. నూతనంగా సీఐగా బాధ్యతలు స్వీకరించిన అబ్బయ్య శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని, ఏవిధమైన నేరానికి పాల్పడినా చట్టరీత్యా కఠినచర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. పీఎస్‌లోగల క్రైం రికార్డులను పరిశీలించారు. బహిరంగ మద్యం సేవించిన వారికి నాన్‌బెయిలుబుల్ కేసులు తప్పవని హెచ్చరించారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన సేవలు అందించాలని ఎస్ఐ శ్వేతకు సూచించారు.

## జమిలి ఎన్నికలు దేశానికి తీవ్ర హానికరం

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్27,ప్రభాతవార్త:




దేశంలో మోడి తీసుకొచ్చిన జమిలి ఎన్నికలు దేశానికే తీవ్ర హానికరం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని హన్మంతరావు నగర్‌లో ఏర్పాటు చేసిన మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిజెపికి వీస్తున్న వ్యతిరేక పవనాలు చూసి అడ్డదారిలోనైనా అధికారంలోకి రావాలని జమిలి ఎన్నికలను తీసుకొస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీ ఒక్కటే అన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శులుగా మాదాసు రాజు, శాగంటి భాగ్యమ్మ, జక్కుల స్వరూప, సహాయ కార్యదర్శులుగా అంబాల రేణుక, బతుల సుమలతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అల్లి శ్రీనివాస్‌రెడ్డి, చీపిరి యాకయ్య, నాగన్న, సుధాకర్, భాగ్యమ్మ, రాములు, రాజులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

తరిగొప్పుల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :

రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండలకేంద్రంలోని పోలింగ్‌కేంద్రాలను ఆర్డీవో డి.కొమురయ్య శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఇంటింట ఓటర్ల పరిశీలనలో జాబితా రికార్డులను పరిశీలించారు. 18ఏళ్ల నిండిన ప్రతీ ఒక్క యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటుహక్కులేని వారికి ఓటర్లుగా నమోదు చేసుకునేట్లుగా అవగాహన కల్పించాలని బీఎల్‌ఓలకు సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో దీనిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో నాగేశ్వరరావు, ఆర్ఐ రవీందర్, బీఎల్‌ఓలు సుంకరి శారద, సంతోష తదితరులు పాల్గొన్నారు.



# కాటారంలో మండల స్థాయి క్రీడోత్సవాలు

*కాటారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి నుంచి ఆరు రంగాలలో జిల్లా స్థాయికి ఆరుగురుని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కళా ఉత్సవాలకు ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి శ్రీదేవి, సభాధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు, కేజీబివి, గురుకుల పాఠశాలలు పాల్గొన్నాయి. కళోత్సవంలో జిల్లాకు గ్రూపు డ్యాన్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల సౌమ్యబృందం, పాటల పోటీల విభాగంలో తెలంగాణ సోషల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాల దామరకుంట బాలిక మార్త చిత్రలేఖనంలో



తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కాటారం గీత్విక, కథలు చెప్పేపోటీలో తెలంగాణ సోషల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికలు దామెరకుంట బాలిక మార్త చిత్రలేఖనంలో తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కాటారం గీత్విక, కథలు చెప్పె పోటీలో తెలంగాణ సోషల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాల దామెరకుంట బాలికల మార్త చిత్రలేఖనంలో తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కాటారం గీత్విక కథలు చెప్పె సొసైటి చెప్పేటువంటి తెలంగాణ సోషల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాల దామెరకుంట బాలికలు జే.దమయంతి వాయిద్య సంగీతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుడు జి.సాత్విక్, జిల్లాకు ఎంపిక కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సతీష్, ప్రతాప్ నాయక్, రాజారం నాయక్, పద్మజ, విజయలక్ష్మీ, ఇందిరా వ్యవహరించారు. కవిత, రజిత, సుజాత రాజునాయక్ శ్రీధర్ సద్గుణలు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

*కాటారం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శుక్రవారం కాటారం మండలంలోని గంగారం హైస్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు బ్యాగులు, షూస్, వాటర్ బాటిల్స్, గ్యాస్ స్టవ్ పొయ్యిని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, గంగారం మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, తెప్పెల ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కోశాధికారి నీలారపు సమ్మయ్య, నీలారపు రాజు, గంగారం యూత్ అధ్యక్షులు రాకేష్, ఉపాధ్యక్షులు ఉడుత తిరుపతి, మాజీ సర్పంచ్‌లు అందె సత్యనారాయణ, బండారి శ్రీధర్, కాల్వ రాజయ్య, ఆకుదారి ప్రభాకర్, సీనీయర్ నాయకులు ఎనగంటి తిరుపతి, బండం రాజిరెడ్డి, గద్దల రమేష్, జిల్లె మహేష్, మొగిలి రాజ్ కుమార్, పూసల శశికాంత్, తాటిపాముల రాజబాబు, సంతోషం శ్రీనివాస్, గద్దల మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలి

**-ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఎంపిఓ పిల్లి వీరస్వామి**

*కాటారం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



కాటారం మండలంలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అదికారి పిల్లి వీరస్వామిలు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలో సింగిల్ ప్లాస్టిక్ యూజ్‌పై హోటల్ యజమానికి రూ.2వేల జరిమాన విధించినట్లు తెలిపారు. ఎవరైనా సరే ప్లాస్టిక్ రహిత సమాజంలో భాగస్వాములు కావాలని, లేనిపక్షంలో జరిమానాలతో పాటు హెచ్చరించడం జరిగినట్లు తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా డ్రైడేను నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ వద్ద క్లీనింగ్ చేపించి, అన్ని టెంపుల్స్, మసీదులు, చర్చీల వద్ద క్లీనింగ్ చేపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వారితో పాటు కాటారం పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**-సన్మాన కార్యక్రమానికి బయలు దేరిన మలిదశ ఉద్యమకారులు**

*మహాముత్తారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మలిదశ ఉద్యమకారులను గుర్తించి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నుండి మలిదశ ఉద్యమకారులు బయలు దేరి వెళ్లారు. ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. వెళ్లిన వారితో ఇంతియాజ్ బేగ్, కంకణాల తిరుపతి రెడ్డి, పుట్టపాక రాజన్న, లింగమల్ల సదువలి రావు, మాలోత్ శ్యాంలాల్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*మహాముత్తారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన జనగాం రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ అజయ్, కండెల వినయ్, రఘుపాల్, సడవలి, గౌరవేణి రాజయ్య, లక్ష్మణ్, మాంతయ్య, దూలం రమేష్, యండి యాకుబ్, విజయ్, పరశురాం, జనగాం రాజయ్య, గజ్జల రాజయ్య, బౌతు రామయ్య, తదితరులు ఉన్నారు.

## అధికారుల వివక్షకు ప్రతిరూపం విగ్రహాలకు అవమానం

*కాటారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



ప్రభుత్వ అధికారుల వివక్షకు ప్రతిరూపం కాటారం సెంటర్‌లో విగ్రహాలకి అవమానమని రజక సంఘం నాయకులు తెలిపారు. చాకలి కులం అని అవమానపరిచే విధంగా, ప్రభుత్వ అధికారులు కాటారం సెంటర్‌లో జరిగిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలకు, అధికారిక, ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ ఏఒక్క అధికారి కూడా హజరు కాకుండా కనీసం కాటారం మండలకేంద్రంలో ఏఒక్క ప్రభుత్వ కార్యాలయంలో నివాళులర్పించకుండా కావాలని విస్మరించారని అన్నారు. ఇట్టి విషయమై కుల అహంకర ధిక్కరణ క్రింద, జిల్లా కలెక్టర్‌కి, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కాటారం మండల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహీ సేవాలో భాగస్వాములు కావాలి

**-కాటారం పిహెచ్‌సీ డాక్టర్ యం.మౌనిక**

**-గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలు..మందుల పంపిణీ**

*కాటారం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*




స్వచ్ఛతహీ సేవాలో భాగంగా కాటారం మండలంలోని ఆయా గ్రామాల్లో వైద్య శిభిరాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని దామెరకుంట, చింతకాని, బస్వాపూర్, కొత్తపల్లి, ఇబ్రహీంపల్లి, ధన్వాడ, శంకరాంపల్లి కొత్తపల్లి, కాటారం, గారెపల్లి గ్రామాలలో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. పోతల్వాయి, లక్ష్మీపూర్, బస్వాపూర్ గ్రామాలలో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత, డాక్టర్ సుమన్, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్‌ఎంలు సరళ, విజయలక్ష్మీ, రజిత, మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఆశాలు లక్ష్మీ, శారధ, రజిత, సంధ్య, లక్ష్మీ, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అర్థశతాబ్దోత్సవాలను విజయవంతం చేయండి

*గార్ల, సెప్టెంబర్27 ప్రభాతవార్త:*

అక్టోబర్24న ఉస్మానియా యూనివర్సిటి ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న పిడిఎస్‌యు అర్థశతాబ్దోత్సవ సభను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు అర్థశతాబ్దోత్సవ సభ విజయోత్సవ పోస్టర్లను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు యాభైఏండ్ల పిడిఎస్‌యు విప్లవ ప్రస్థానంలో అనేకమంది విద్యార్థి రత్నాలు బిగిపిడికిలి జెండా కోసం తమప్రాణాలు తృణపాయం చేశారన్నారు. ఎందరో వీరులు ప్రాణాల త్యాగాల ఫలితంగా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం నిలిచిందన్నారు. పిడిఎస్‌యు పోరాటస్ఫూర్తిని, అమరవీరుల ఆశాయాలను ఎత్తిపడుతూ ఆవిర్భావ 50యేండ్ల ఉత్సవమహాసభలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్, వినేష్, త్రిష, ఉష, పార్వతి, తదితరులున్నారు.



## మండల విద్యాధికారిణీగా ఇంజంపల్లి శ్రీదేవి

*కాటారం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



కాటారం మండల విద్యాధికారిణీగా శుక్రవారం నూతనంగా బాధ్యతలను ఇంజంపల్లి శ్రీదేవి చేపట్టారు. ఈసందర్భంగా ఎంఆర్‌సి సిబ్బంది వాలువా, పుష్పగుచ్ఛంతో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సిసిఓ సిరిసిల్ల వరప్రసాద్, ఎంఐ కో-ఆర్డినేటర్ గద్దల సుదర్శన్, ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ పున్నం రమేష్, ఐఆర్పీలు సత్యనారాయణ, సతీష్, సిఆర్పీలు తిరుపతి రెడ్డి, రవిశంకర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అధికారులు తోడ్పాటు అందించాలి

**-స్టేషన్‌ఘన్‌పూర్**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

హన్మకొండ జిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:



స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పరిధిలోని హన్మకొండ జిల్లాకు సంబంధించిన ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ధర్మసాగర్ వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు, భవనాల శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్య, విద్య తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నిరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ధర్మసాగర్ వేలేరు మండలాల్లో ప్రభుత్వ భూములు సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ భూముల వివరాల నివేదికను అందజేయాలన్నారు. ఈ రెండు మండలాల్లో అక్రమ మైనింగ్ జగరకుండా అధికారులు పకడ్బంధీగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కూడా ఆక్రమణకు గురికాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. భూముల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. వేలేరు మండలానికి సంబంధించి తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. గురుకుల పాఠశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాధనలను కలెక్టర్‌కు అందజేసినట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా నిధులను కేటాయిస్తారని తెలిపారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య మాట్లాడుతూ ధర్మసాగర్ వేలేరు, మండలాభివృద్ధికి కావాల్సిన నిధులను అందజేస్తానని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి, డీఈవో వాసంతి, వివిధ శాఖల ఉనవతాధికారులు, తహసీల్దార్‌లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.




## భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:



వరంగల్‌లోని భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానం చైర్మన్ శేషు, ఈవో శేషుభారతి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భద్రకాళిదేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానాన్ని అందజేసి ఉత్సవాలకు రావాలని ఆలయ ఈవో చైర్మన్ కోరారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి**

శాయంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాకమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి మాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తొలి, మలి దశ తెలంగాణరాష్ట్ర పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్యమంత్రి పోషించారని అన్నారు. ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ మంత్రిగా వివిధ హోదాలలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమానికి పరిమితపించారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువతకు ఆదర్శమని, ఆయన పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసీ, కృష్ణమూర్తి, ప్రపంచరెడ్డి, రాజేందర్, మార్కొండేయ రవి, కట్టయ్య, వీరన్న, చంద్రమౌళి, రాము, పాల్గొన్నారు.

## సైన్స్ మేళాలో ఆర్ఎఫ్ విద్యార్థుల ప్రతిభ

పర్వతగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

వనిత అచ్యుత పాయ్ విద్యాలయ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్న విద్యార్థులు కొప్పు శ్రవణ్, సాయి, పి.రాజేష్‌లు సైన్స్ మేళాలో పాల్గొని తృతీయ స్థానం పొందిననట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.జనార్ధన్‌రెడ్డి స్వామివివేకనంద దినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ ఆఫెర్, సైన్స్ మేళా, వరంగల్ జిల్లా ఏవీవీ, జూనియర్ కళాశాల వరంగల్‌లో నిర్వహించిన ఈ సైన్స్ మేళాకి సుమారు 34 సైన్స్ ఎగ్జిబీషన్స్ రాగా కల్లెడ, ఆర్‌డీఎఫ్ కళాశాలకు చెందిన మా విద్యార్థులు తృతీయ స్థానం పొందటంతో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం సత్యనారాయణ, జయశంకర్, శ్రీనివాస్, సంతోష్, మహేషన, సైదులు, గుంశ్వలి, హైమవతి అభినందనలు తెలియజేశారు.



## బహుజన సూర్యుడు లక్ష్మణ్‌బాపూజీ

**-పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.సంగాని మల్లేశ్వర్**

ప్రభాతవార్త- సుబేదారి:



పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ పేర్కొన్నారు. ముందుగా కొండ లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ దేశమంతటా స్వాతంత్రం వచ్చి ఆనందోత్సవాలు జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం పాలనలో ప్రజలంతా ఇబ్బంది పడ్డారు. నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకుల్లో కొండా లక్ష్మణ్‌బాపూజీ ఒకరని అన్నారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి ఎంతగానో కృషి చేసిన బహుజన సూర్యుడు బాపూజీ అని కొనియాడారు. నాడు తెలంగాణ ఉద్యమానికి తన ఇంట్లో నుండే బీజం వేసినారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలినటువంటి త్యాగనిరతుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర నాయకులు మెరుగు బాబు, యాదవ్, పాస్ నాయకులు డాక్టర్ శ్రీకాంత్‌యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుగౌడ్, మోటె చిరంజీవి, గోసగోని కిరణ్‌కుమార్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డెమ్మ సంబరాల్లో నాయిని నీలిమరెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ 52వ డివిజన్ పరిధిలోని విద్యానగర్ రాజీజీనగర్‌లో ఈగ కవిత రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు ఏర్పాటు మహిళలు ఏర్పాటు చేసుకున్న బొడ్డెమ్మ(పూల పండుగ)లో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సతీమణి నాయిని నీలిమరెడ్డి, కొబ్బరికాయ కొట్టి గౌరమ్మకు పూజ చేశారు. వారు మాట్లాడుతూ సృష్టిలో ప్రతి జీవిది బ్రతుకు పోరాటమే, బ్రతుకుతో ప్రత్యక్ష సంబంధం ఉన్న పండుగ బతుకమ్మ ప్రకృతిలో ప్రత్యక్ష సంబంధం ఉన్న పండుగ బతుకమ్మ ప్రకృతిలో మనిషికి ఉండే సంబంధాన్ని స్పష్టంగా చెప్పే పండుగ ప్రత్యేకంగా తెలంగాణ ఆడపడుచులకు అన్ని పండగల కెల్లా పెద్ద పండుగ బతుకమ్మ, స్త్రీలతో ఉన్న ఆధ్వితీయమైన శక్తిని వెలికి తీసే పండుగ అని పేర్కొన్నారు.

## ఉల్లి వెల్లుల్లి ధరలను నియంత్రించాలి

**-బ్లాక్ మార్కెట్‌దారులపై చర్యలు తీసుకోవాలి**

**-సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

బాలసముద్రం- ప్రభాతవార్త



ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి సహ నిత్యవసర వస్తువల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హనుమకొండ కాళోజి సెంటర్‌లో పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి తదితర నిత్యావసర వస్తువులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాను ఉద్దేశించి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యవసరాల ధరలను తగ్గిస్తాయని చెప్పి నరేంద్రమోడీ మూడోసారి అధికారంలోకి వచ్చినా ధరలను నియంత్రించలేదని అన్నారు. దేశంలో ఉల్లి వెల్లుల్లి కొరత లేకున్నా దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు భారీగా పెరగడానికి కారణమవుతున్నారని, అలాంటి ధళారులు బ్లాక్‌మార్కెట్ దారులపై చర్యలు తీసుకోకుండా వారికి కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్,అశోక్, స్టాలిన్, మంద సదాలక్ష్మి, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, కర్రె లక్ష్మణ్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, అనుకారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రేబిస్ నివారణ టీకాలు

పర్వతగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రాథమిక పశు వైద్యశాల పర్వతగిరి నందు ఉచిత రేబిస్ నివారణ టీకాలు వేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి డాక్టర్.కె.రాజు తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీ నాడు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. అందులో భాగంగానే మన మండలంలోని పర్వతగిరి పశువైద్యశాల, మన మండలంలోని పర్వతగిరి పశువైద్యశాల, చింత నెక్కొండ, పశువైద్యశాల యందు ఉచిత రేబిస్ నివారణ టీకాలు వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెంపుడు కుకకలకు ఉచితంగా రేబిస్ నివారణకు టీకాలు వేయబడుతుందని, మీ పెంపుడు కుక్కలకి రేబిస్ నివారణ టీకాలు సమీప పశువైద్య శాల యందు వేయించాలన్నారు.

# మోటార్ల చోరీలతో రైతులు బెంబేలు

**పసర లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలు..**
**కాపర్ వైర్ సేకరణ లక్ష్యంగా దొంగలు హల్ చల్..**
**ఇలా అయితే వ్యవసాయం చేయలేమంటు**
**రైతులు కన్నీటి పర్యంతం..**



**గోవిందరావుపేట ప్రభాత వార్త,**
ప్రకృతి కన్నెర్ర చేసి పంట పొలాల్లో ఇసుక మేటలు వేసినా... గుండె నిబ్బరం చేసుకుని ఉన్న కొద్ది సాగు భూమిలో అష్ట కష్టాలు పడి వ్యవసాయం చేసుకుంటున్నా రైతన్నకి వ్యవసాయ మోటార్ల చోరీ దొంగల ముఠాతో కంటిమీద కునుకు లేకుండా పోయింది.గతేడాది ప్రకృతి వైపరీత్యాలతో కుదేలైన అన్నదాతకి రైతు రుణమాఫీతో ఊరట కలిగించినా,వ్యవసాయ మోటర్ల వరుస దొంగతనాలతో, కొత్త వ్యవసాయ మోటార్లు సమకూర్చుకోవడానికి అధిక రుణ భారం అవుతుంది.పసర గ్రామపంచాయతీ పరిధిలో గత రెండు మూడు నెలల నుంచి, గుండ్ల వాగు, దయ్యల వాగు సమీపంలో, రంగాపూర్ ప్రాజెక్టు కాలువ, కొండింగలమొరి పరిధిలో వరుసగా మోటార్ల దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శుక్రవారం నాడు గుండ్ల వాగు సమీపంలో 8 మోటర్లు చోరీకి గురి అయ్యాయి.గుండ్ల వాగు సమీపంలో గతంలో దొంగతనాలకు గురైన రైతుల మోటర్లే, మళ్లీ అదే విధంగా చోరీకి గురయ్యాయి. మోటార్లకు చెందిన రైతులు ఇక వ్యవసాయం చేసిన దండగ అని, వరి వ్యవసాయ మీద మిగిలేది అంతంత మాత్రమే అని, తిండి గింజలు అయినా మిగులుతాయనే ఆశతోనే రుణభారమైన వరి పంట సాగుకు సిద్ధమవుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

గత ఏడాది జులై 27వ తేదీన కురిసిన భారీ వర్షాలకు పసర గుండ్ల వాగు సమీపంలో ఉన్న రైతల పొలాలు భారీ వర్షాల వరద ఉధృతికి, నాటు వేసిన పొలాలు వరద దాటికి కొట్టుకుపోవడంతో, పంట పొలాలలో భారీగా ఇసుక మెట్టలు పెట్టడంతో, గత సంవత్సరం పంటలు పండక పోవడం వలన,రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు అదే విధంగా అప్పులు చేసి పొలాలను బాగు చేసుకొని, ఈ సంవత్సరం నాటు వేసిన దగ్గర నుండి ఇప్పటివరకు రెండు సార్లు రైతుల వ్యవసాయ మోటర్లు దొంగిలించ బడ్డాయి. మోటర్లు దొంగతనాలు జరిగిన సందర్భాలలో ప్రతిసారి పోలీసులకు ఫిర్యాదులు చేశామని రైతులు చెబుతున్నారు.

**నాలుగు సార్లు మా పొలంలో వ్యవసాయ మోటర్లు దొంగిలించారు...**
**తుక్కాని గాంధీ, రైతు పసర.**



నాకున్న ఆరు ఎకరాలలో వ్యవసాయం చేసుకుంటున్నాను. గత 18 నెలల నుంచి నాలుగు సార్లు ఫైవ్ హెచ్పి మోటార్లు చోరీలకు గురైంది. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయం చేయలేక ఆవేదన చెందుతున్నాము. గత సంవత్సరం భారీ వర్షాల వరద ఉధృతికి నాటు వేసిన పొలం మొత్తం ధ్వంసం అయింది.ఇసుక మేటలు పెట్టడంతో పొలాన్ని చదును చేయడానికి ఎకరానికి 50,000 చొప్పున పెట్టుబడి అయింది. నాటు పెట్టిన నుండి ఒకపక్క కోతులు పంటకు త్రీవ నష్టం చేస్తున్నాయి.శుక్రవారం తెల్లవారి సమయంలో గుండ్ల వాగు ఒడ్డు వెంబడి నా మోటార్లతో పాటు ఏడుగురు రైతుల మోటార్లు చోరీకి గురయినాయి.గతంలో కూడా వాగు వెంబడి ఉన్న రైతుల మోటార్లను మూడుసార్లు దొంగలించడం జరిగింది.గురువారం నాడు గుండ్లవాగు ప్రాంతంలో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో క్వాలిస్ వాహనంలో కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా మోటార్లు ఉన్న ప్రాంతంలో తిరిగారని ఆ ప్రాంత రైతులు అన్నారు.

**మోటార్ల దొంగతనాల దొంగల కట్టడికి అధికారులు దృష్టి పెట్టాలి.**
**దానసరి బలరాం, ఉప్పలగడ్డ గ్రామ రైతు.**

నాకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి



ఉంది. గత 20 రోజుల క్రితం 5 హెచ్పి మోటర్ దొంగలించారు. అదేవిధంగా నా చుట్టు ఉన్న పొలాల వారు.యానాల ధర్మారెడ్డి 5 హెచ్పి, తుమ్మల వెంకటేశ్వరరావు 7.5 హెచ్పి రెండు మోటార్లను, కాపర్ వైర్ ని తీసుకువెళ్లారు. వెనుక జోగయ్య, దీపాక కృష్ణ,నూకల కృష్ణ, బొప్ప స్వామి, పసర నాగారం గ్రామ రైతులు, కంటెం వెంకటేష్అనే రైతు పొలం రాఘవపట్నం, రహదారి వెంట ఉండడంతో వారి వ్యవసాయ మోటర్లు కూడా దొంగిలించ బడ్డాయి.అలాగే తుక్కాని గాంధీ, పగిళ్ల జనార్ధన్ రెడ్డి, కంసాని రాంరెడ్డి, కొమురెల్లి జనార్ధన్ రెడ్డి, ఓలాద్రి నీరజ, సోమయ్య, షేరు అశోక్ రెడ్డి, వర్ధన్ చందర్ రాజ్ అనే రైతుల మోటార్లను శుక్రవారం తెల్లవారి గంటల సమయంలో మోటర్లు చోరీకి గురయినాయి. మళ్లీ మోటార్లు కొనుగోలు చేయాలంటే వేల రూపాయల రుణభారమవుతుంది.మోటార్ల దొంగతనాల దొంగల కట్టడికి అధికారులు దృష్టి పెట్టాలి.

# పసర పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ ఐపిఎస్

**ఎఫ్ఐఆర్‌ల నమోదు, కేసులలో నేర దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలి.**
**ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి, కనీస అవసరాలు కల్పించాలి.**
**డయల్ 108 కాల్స్ కు సత్వరమే స్పందించాలి.**
**విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్న జిల్లా ఎస్పీ డా॥ శబరీష్ ఐపిఎస్**

**ములుగు జిల్లా క్రైమ్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** వార్షిక తనిఖీల్లో భాగంగా పసర పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి డా॥ శబరీష్ ఐపిఎస్ తనిఖీ చేసారు. స్టేషన్‌లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకొని పెండింగ్‌కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని తనిఖీ చేసి సిబ్బంది కవాతు నైపుణ్యాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ఐఆర్ నమోదు కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నమోదు చేయాలని రిసెప్షన్ డ్యూటీస్‌లో ఫిర్యాదుదారుని పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం చేకూరుతుంది అనే నమ్మకం కలిగే విధంగా నిష్పక్షపాతంగా పని చేయాలనీ నేర పరిశోధనలో ధర్యాప్తు అధికారి సాక్షాధారాలను సేకరించడంలో నైపుణ్యంగా వ్యవహరించాలని, గ్రామ పోలీసు అధికారి గ్రామంలో గల ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు స్టేషన్ హౌస్ అధికారికి తెలియ చేయాలని, వవిధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడని లేదా వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది బాధ్యతతో కూడు కున్నదని క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలనీ తెలియ చేసారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్య క్రమంలో ములుగు ఓఎస్‌డి మహేష్ బి గితే ఐపీఎస్ ములుగు డిఎస్‌పి రవీందర్ సిఐ పస్రా రవీందర్ ఎస్సై కమలాకర్, ప్రొబేషనరీ ఎస్ఐ బుట్టి చంద్రశేఖర్ నరేష్ బుస్స, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ములుగులో 17 ఏళ్లుగా శ్రీ దర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు

ములుగు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :



శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ములుగు శ్రీ రామాలయం ఆవరణలో గత 17 సంవత్సరాల నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం కూడా శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 3 వ తేదీ న ప్రారంభించుటకు కమీటీ ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవ కమిటీ గౌవర అధ్యక్షులు బండారి మోహన్ కుమార్ తో కలిసి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

## అటవీశాఖ అధికారులపై డాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**పోరిక రాహుల్ నాయక్**



**ములుగు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** విధుల్లో ఉన్న అటవీశాఖ అధికారుపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని పోరిక రాహుల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పోడు కొట్టోద్దని ప్రతిరోజు చెప్తున్నా కానీ పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా చదువు చేస్తూ అటవీశాఖ అధికారులు తమ నిక్సార్సుగా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఇలా దాడి చేయడం చాలా బాధాకరమైన విషయమని ఆయన తెలిపారు. ఇది ఇలా ఉంటే ప్రమాదంలో గాయపడిన అటవీశాఖ అధికారులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించి దాడికి పాల్పడ్డ వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి మరొకసారి ములుగు జిల్లాలో అటవీశాఖ అధికారులపై దాడులు ఆపేలా ఇప్పుడు దాడి చేసిన నింధితులకు బహిరంగంగా శిక్ష విధిస్తే కానీ ఇలాంటి దాడులు మళ్లీ జరగవని రాహుల్ నాయక్ తెలిపారు.

## రవి మృతి కారకున్ని జైలుకు తరలింపు

**...48గంటల్లో కేసు చేదించినా పోలీసులు**

ప్రభాతవార్త కన్నాయిగూడెం

మండలంలోని ఇటీవల అనుమానాస్పదంగా మరణించిన లంజపల్లి రవి మరణం మిస్టరిని కన్నాయిగూడెం పోలిసులు 48 గంటల్లో చేదించారు.యస్ఐ వెంకటేశ్ వివరాల ప్రకారం లంజపల్లి రవికుమార్ కన్పించడం లేదని అతని మమా లక్ష్మయ్య పిర్యాదు చేసారని అన్నారు.అలాగే 24.03.2024 రొజునా రవికుమార్ మృతదేహం ఏటూర్ కంతనపల్లి శివారులో అనుమాన స్పదంగా లభ్యమైందని రవి కుమార్ మృతదేహం అని అతని చేయిపై పచ్చబోట్టుఅధారంగా గుర్తించామని తేలిపారు.అలాగే రవికుమార్ రెండునెలల నుండి ఏటూర్ గ్రామంలో తమ అత్తమమా ఇంటి వద్ద ఉంటు కూలిపని చేసుకునేవాడని 21.09 2024 రోజునా పుట్ట రమేష్,లంజపల్లి రవికుమార్ ఇద్దరు రమేష్ సాగు చేస్తున్నా భూమిలో ట్రాక్టర్‌తో కల్టివేటర్ రోటవేటార్‌తో భూమిని దున్నుతున్నారు.రోటవేటర్ భూమిలోపలికి దిగడం లేదని రమేష్, రవికుమార్ ని రోటావేటర్ పై నిలబెట్టి ట్రాక్టర్‌ని నడుపుతుండగా రవికుమార్ రోటావేటర్‌లో పడి చనిపోవడం జరగిందని అన్నారు. అనంతరం రమేష్,రవికుమార్ యొక్క ఆనావాలుగాని,సాక్ష్యధారాలు గాని లేకుండా చేసే ప్రయత్నం చేసారని వివరించారు.నిందితుడు రమేష్ పై కేసు నమోదు చేసి జైలు పంపినట్లు యస్ఐ వెంకటేశ్ వెల్లడించారు.

## పొట్టి శ్రీరాములు పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

-ఆర్యవైశ్య వెంకటాపురం మండల అధ్యక్షుడు వేల్పూరి లక్ష్మీనారాయణ



**వెంకటాపురం అర్బన్,ప్రభాతవార్త:** పొటిన శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డిగా పేరు మార్చడం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వెంకటాపురం ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు వేల్పూరి లక్ష్మీనారాయణ అన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తెలుగు విశ్వ విద్యాలయానికి తొలగించడం అమనుషం అన్నారు. స్వతంత్ర ఉద్యమంలో గాంధీ వెంట నడిచి సత్యం అహింస శాంతి మార్గాలను తూచా తప్పకుండా పాటించిన సబర్మతి ఆశ్రమంలో గాంధీ వెంట నడిచారన్నారు. అదే స్ఫూర్తితో హరిజనోద్ధరణ కార్యక్రమం ద్వారా హరిజనులు ప్రతి దేవాలయంలో ప్రవేశించేలా ఉద్యమం చేపట్టి అది సాధించి అదే స్ఫూర్తితో తెలుగు జాతి ఐక్యత కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు లాంటి మహనీయుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో సైతం చదువు కున్నామని, అలాంటి వ్యక్తి పేరు భావితరాలను తెలుగు జాతికి తెలియ జేయాల్సిన అవశ్యకతను గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ నిర్ణయంపై అన్ని జిల్లాలు మండలాల నుంచి ముఖ్య మంత్రికి ప్రభుత్వ ప్రతినిధులకి వినతిపత్రం ఇవ్వాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ వివాదాస్పద నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆర్యవైశ్యులందరూ ఏకమై భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమని తెలిపారు.

## చల్వాయిలో వడ్డెర కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి సీతక్క

గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలోని శుక్రవారం నాడు చల్వాయి గ్రామంలో తెలంగాణ మంత్రి వర్యులు దనసరి సీతక్క వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని, మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. అదేవిధంగా పాలడుగు వెంకటకృష్ణ వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని మంజూరు చేసిన సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటకృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల ముందు చల్వాయి గ్రామంలో వడ్డెర కుల సంఘానికి కమ్యూనిటీ భవనం నిర్మిస్తానని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క కుల సంఘ భవనాన్ని మంజూరు చేశారని, అలాగే భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. సీతక్క నేడు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా వెంటనే భవన నిర్మాణానికి పూజ కార్యక్రమాలు చేశామని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం వడ్డెర కుల సంఘం భవనం మంజూరు చేసిన వడ్డెర కుల సంఘం సభ్యులు సీతక్కకి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యలను తన మస్యలుగా భావించి, ప్రతి సమస్యను పరిష్కార దిశగా అడుగులు వేస్తూ, అసలు సిసలు ప్రజా నాయకురాలిగా ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్న సీతక్కకి వెంకటకృష్ణ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, మాజీ ఎంపీటీసీ చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు వేల్పుగొండ ప్రకాష్, వడ్డెర కుల సంఘం సభ్యులు పిట్టల సమ్మయ్య, ఎల్లయ్య, శివరాత్రి భిక్షపతి, పిట్టల వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రెబీస్ వ్యాధి నివారణ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

*జనగామ టౌన్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలోని అన్ని మండల పశువైద్యాధికారులు రెబీస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వై.రాధాకిషన్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ రెబీస్ వ్యాధి నివారణ సందర్భంగా అవగాహన పోస్టర్‌ను కలెక్టరేట్‌లో పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనగామ జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వై.రాధాకిషన్ మాట్లాడుతూ అన్ని మండలాల్లో పశువైద్యాధికారులు ఉచితంగా రెబీస్ వ్యాధి నివారణ టీకాలు వేస్తారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో, పబ్లిక్ స్థలాల్లో రెబీస్ వ్యాధిపై అవగాహన, నివారణ చర్యలకోసం అవగాహన తరగతులు నిర్వహిస్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సయ్య, ఎడీ డా.దేవేంద్ర, హఫీజ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శంకరమంచీయం పుస్తక ఆవిష్కరణ

*పాలకుర్తి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో విద్యార్థులు మాతృభాషలో నైపుణ్యం సాధిస్తే ఇతర విషయాలను సులభంగా అవగాహన చేసుకోవచ్చుని, చదువుతోపాటు మానవతా విలువలను ముఖ్యంగా సంభాషణ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కవి, రచయిత సాహితీవేత్త విమర్శకుడు విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు శంకరమంచి శ్యాంప్రసాద్ అన్నారు. తాను రచించిన శంకరమంచీయం పుస్తకావిష్కరణ సభ తాను చదివిన స్థానిక జడ్పీ పాఠశాలలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ శ్యాంప్రసాద్ విద్యార్థి దశ నుంచి సాహిత్యంపట్ల తెలుగు భాషాపట్ల అభిరుచి కలిగి డాక్టరేట్ సాధించారని కొనియాడారు. కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, స్థానికులు ఏ సోమేశ్వర్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు ఒరుగంటి రమేష్, నరసింహమూర్తి, సోమయ్య, జ్యుత, కందుకూరి రవి, బైకాని వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు చేయాలి

*గార్ల, సెప్టెంబర్27 ప్రభాతవార్త:*

విప్లవ ధీరుడు భగత్‌సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత రాజీలేని పోరాటాలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. సర్దార్ భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బస్టాండ్ సమీపంలోని భగత్‌సింగ్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో బ్రిటీష్ ప్రభుత్వం అరాచకాలు, నియంతృత్వ పోకడలను రాజ్‌గురు, సుఖ్‌దేవ్,లతో కలిసి ఎదిరించిన ధీరుడన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో స్వేయ్యాకాంక్షను రగిల్చి దేశ స్వాతంత్ర్య కోసం చేస్తున్న ఉద్యమంలో పిన్నవయసులో ఉరికంభం ఎక్కిన వీరుడన్నారు. రెరెలాడే విప్లవ పతాక షాహీద్ భగత్‌సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు అంబటి వీరస్వామి, అలవాల రామకృష్ణ, సింగు నాగరాజు, నాగేశ్వరావు, ప్రవీణ్, కోటయ్య, సాయి, నవీన్, రాము, శ్రీను, రాజేష్, అంజయ్య, ప్రసాద్, తదితరులున్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## ఉపాధ్యాయ జేఏసి చర్చలు సఫలం

పీవో హామీతో ధర్నా విరమించిన జేఏసి



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘాల ఏజేసీ నేడు నిర్వహించనున్న ధర్నాను విరమించు కున్నట్లు ఆ సంఘం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల ఫెండింగ్ సమస్యలను పరిష్కరించక పోవడంతో టిడబ్ల్యూ ఉపాధ్యాయ సంఘాల జేఏసి నేడు ధర్నాకు పిలుపునివ్వడంతో ఇట్టి విషయంపై స్పందించిన ఐటిడిఏ పీవో చిత్రా మిశ్రా ఉపాధ్యాయ జేఏసీ నాయకుతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో నేడు నిర్వహించే ధర్నాను వాయిదా వేయడం జరిగిందని టిడబ్ల్యూ ఉపాధ్యాయ జేఏసి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ జేఏసి నాయకులు పీవో చిత్రా మిశ్రాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా బాబా జయంతి వేడుకలు

ప్రత్యేక పూజలు, మహా అన్నదానం



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** స్థానిక సాయిబాబా ఆలయంలో శుక్రవారం బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో బాబాకు ఉదయం 6 గంటల నుండి పంచా మృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రత్యేక అలంకరణలో బాబా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేకంగా తయారు చేయించిన స్వీటు కేక్‌ను (కలాకంద) ను ఉదయం 10.30 లకు భక్త జన హర్ష ధ్వనుల నడుమ చిన్నారులచే కేక్ కట్ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబా జయంతి సందర్భంగా ఆలయ కమిటీ వారు బాబా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేష్, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు చెన్న ముత్తయ్య, బచ్చు సత్య నారాయణ మరియు ఆలయ కమిటీ సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎస్సై సతీష్

*నర్సింహులపేట,సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

మండలంలోని బొజ్జన్నపేట గ్రామ శివారు బిమ్లా తండాకు చెందిన బానోతు సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎస్సై సతీష్ మృతుని కుటుంబానికి క్వింటా బియ్యంతోపాటు, నిత్యవసర సరుకులను ఇంటి వద్దకు వెళ్ళి అందచేశారు. నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందచేసి అండగా నిలిచిన ఎస్సైని పలువురు అభినందిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు బానోతు దస్రు,పోలీసులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెస్ ఒలంపియాడ్‌లో బంగారు పథకం సాధించిన క్రీడాకారులు

**- సన్మానించిన సీఎం రేవంత్**



**ప్రభాతవార్త- సుబేదారి:** చెస్ ఒలంపియాడ్‌లో బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సన్మానించారు. శుక్రవారం హైదరాబాద్, జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిఇ ఆద్వర్యంలో ఇటీవల యూరప్లఓ జరిగిన చెస ఒలింపియాడ్‌లో ంగారు పథకం సాధించిన హనుమకొండకి చెందిన ఎరిగేసి అర్జున్‌కుమార్, ద్రోణపల్లి హరిక క్రీడాకారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి అర్జున్‌కుమార్, హారికలను ప్రత్యేక సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అర్జున్‌కుమార్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌లో మూడవ స్థానంలో నిలిచిన సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రపంచ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు పెంచిన క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహకం క్రింద అర్జున్, హారికలకు రూ.25లక్షలను ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే.శివసేనారెడ్డి, స్పోర్ట్ అథారిటీ ఎండి సోని, బాలదేవి, ఇతర ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా జూనియర్ బాల్‌బ్యాట్మెంటన్ సెలక్షన్స్

**ప్రభాతవార్త- సుబేదారి:**

ఉమ్మడి వరంగల్ జిల్లా జూనియర్ బాల్‌బ్యాట్మెంటన్ సెలక్షన్ ఆదివారం రోజు ఉదయం హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్‌లో నిర్వహించడం జరుగుతుందని ఓ ప్రకటనలో ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ బీ.వీరన్న తెలిపారు. ఈ సెలక్షన్స్‌కి బాలబాలికలు ఉదయం 9గంటల లోపు ఆధార్‌కార్డుతో విధిగా హాజరు కావాలన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు కామారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.



# కొండా లక్ష్మణ బాపూజి చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

**మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత**
**మహనీయుని జీవితం రేపటి తరానికి ఆదర్శం**
**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**



**పరకాల,ప్రభాతవార్త:** కొండా లక్ష్మణ్ బాపూజి జీవిత చరిత్రను భావితరాలకు తెలిసే విదంగా పాఠ్యాంశంగా చేర్చాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.కొండా లక్షణ్ బాపూజి జయంతి సందర్బంగా శుక్రవారం పరకాల పట్టణంలోని బస్ డిపో సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి రేవూరి ప్రకాశ్‌రెడ్డి పూలమాల వేసి నివాలులర్పించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారుడిగా ప్రజాస్వామికవాదిగా పీడిత ప్రజల పక్షపాతిగా నిబద్ధత కలిగిన గోప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ బాపూజి జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు.తెలంగాణ జాతీయ సమైఖ్యతా వజ్రోత్సవాల నేపద్యంలో తెలంగాణ సాయుద రైతాంగ పోరాట కాలంలో ఆయన చేసిన కృషిని నిస్వార్ధ సేవలనను మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి,మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామక్రిష్ణ,పోపా అద్యక్షుడు డా.పోతాని రాజేశ్వరప్రసాద్, సీనియర్ జర్నలిస్టు మెండు రవిందర్,మాజీ జెడ్పిటిసి పాడి కల్పనాదేవి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ,కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ



**గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో నాలుగు రోజులుగా మండలంలోని గ్రామపంచాయతీల మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణాకార్యక్రమాలను శుక్రవారం నాటితో ముగించారు. ఈ శిక్షణా తరగతులు ఈనెల 24 నుండి ప్రారంభం కాగా నాలుగు రోజుల పాటు వాటర్ క్వాలిటీ అవేర్‌నెస్, హ్యాండ్ పంపులు, బోర్‌వెల్స్ మరమ్మతులు, పైపులైన్‌ల లీకేజీల పనుల నిర్వహణ, మోటార్లు, ప్యానల్ బోర్డుల మరమ్మతులు, విద్యుత్ ఓల్టేజి నియంత్రణ, త్రిఫేజ్, టుఫేజ్ విద్యుత్ సరఫరాపై అవగాహన వంటి అంశాల గురించి వివరించారు. చివరి రోజు శుక్రవారం నాటి కార్యక్రమంలో శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి ధృవపత్రాలు జారీ చేసారు. ఈ శిక్షణా శిబిరంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, ఎస్ఇ సురేందర్, ఎంపిడిఓ వీరస్వామి, ఇఇ కృష్ణారెడ్డి, డిఇఇ శ్రావణ్‌కుమార్, ఎఇలు దినేష్, సతీష్, రాజేంద్రప్రసాద్, సూపర్‌వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన జోనల్ స్థాయి క్రీడలు

**నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

68వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నల్లబెల్లి, దుగ్గొండి మండలాలకు సంబంధించిన జోనల్ స్థాయి 14 సంవత్సరాలలోపు బాలబాలికల క్రీడలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమైన ఈ క్రీడలకు సబాధ్యక్షులుగా స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, కరస్పాండెంట్ కమలాకర్‌రావులు, డైరెక్టర్ పొనుగోటి రామారావు వహించారు. ముఖ్య అతిథిగా మహ్మదాపురం పాఠశాల పీజీహెచ్ఎం కాళీదాస్ పాల్గొని మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించి స్నేహ సంబంధాలను మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి యేడు జరిగే జోనల్ స్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభను కబడ్డీ, కోకో వాలిబాల్, క్రీడల్లో గుర్తించి ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు క్రీడలు నిర్వహించగా శనివారం అండర్ 17 సంవత్సరాల లోపు విద్యార్థులకు క్రీడలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.సారంగపాణి, జోనల్ సెక్రటరీ చెన్నబోయిన రాందాస్, బీ.దేవ్‌లాల్, జీ.రవీందర్, ఐలయ్య, శంకర్, నాగరాజు, లింగమూర్తి, వెంకన్న, సుజాత, లావణ్య, కళ్యాణి, రవికుమార్, సతీష్, శ్రీకాంత్, దేవేందర్, నల్లబెల్లి దుగ్గొండి మండలాల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సుమారు 300 మంది పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు పాటుపడాలి

**- కాటారం డిఎస్పీ గడ్డం రామ్మెహన్ రెడ్డి**
**- కాటారంలో ఘనంగా జయంతి ఉత్సవాలు**



**కాటారం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకోసం పాటుపడాలని కాటారం డిఎప్పీ గడ్డం రామ్మోహాణ్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్యలు అన్నారు. పద్మశాలి కులబంధువుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను కాటారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ కులసంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు, దాసరి గట్టయ్య, వలుస వెంకటేశ్వర్లు, గాదె రమేష్, మాచర్ల రాజేందర్, డాక్టర్ ఎలుబాక సుజాత,ఎలగం రవీందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్‌కు మంజూరైన పథకాలు పూర్తి చేయండి

**- మంత్రి తుమ్మలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది లేఖ**



**నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** వ్యవసాయ ఆధారిత రైతాంగ సమస్యలపై రాష్ట్ర వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంత తెలంగాణ రాష్ట్ర స్థాయి సంస్థ, ఉద్యావన పంటలు పండించే రైతుల కోసం పరిశోధన కేంద్రం ఉండాలనే సంకల్పంతో మిర్చి ఎక్కువగా పండే వరంగల్ జిల్లాలో దాన్ని ఏర్పాటు చేయాలని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విన్నవించి ప్రత్యేకంగా హార్టికల్చర్ రిసెర్చ్ స్టేషన్‌ని వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట గ్రామంలో ఏర్పాటుకు జీవో 31 ద్వారా మంజూరి రావటం జరిగింది.సర్వే నంబర్ 58లోని 54 ఎకరాల భూమిని కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్శిటీ వారికి అందజేశారు.నూతన ప్రభుత్వం కొలువుదీరి 10నెలలు గడుస్తున్న సదరు రిసెర్చ్ స్టేషన్‌కు సంబంధించి విషయంలో ఎలాంటి పురోగతి గాని,సమీక్షలు గానీ జరిపింది లేదాఅన్నారు. పనులు ముందుకు సాగకపోవడం బాదధాకరమన్నారు. దాదాపు సంవత్సరం వృధా అయ్యిందన్నారు.వీలైనంత త్వరగా తదుపరి చర్యలు చేపట్టి వరంగల్ జిల్లా రైతాంగానికి మిర్చి పరిశోధన కేంద్రంతో పాటు సీడ్స్,స్పైసెస్‌కు సంబంధించిన అన్ని రకాల పరిశోధనల ఏకైక కేంద్రం రాష్ట్రంలో నర్సంపేటకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు.వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది కేసీఆర్ గారి ప్రభుత్వం,రైతులకు వ్యవయానికి ఉపయోగపడే హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ సంబంధించి తదుపరి చర్యలు చేపట్టి వేగంగా రైతులకు అందుబాటులో తీసుకురావాలని రైతులు కోరుతున్నారన్నారు.

# పర్యాటకం అభివృద్ధి శాంతితో సాధ్యం

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** పర్యాటకం అభివృద్ధి శాతంతో సాద్యం అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిదానయలయ చరిత్ర, టూరిజం మేనేజ్మెంట్ విభాగ అధిపతి డా.చిలువేరు రాజ్‌కుమార్ అధ్యక్షతన చరిత్ర విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలు పర్యాటకంపై పెద్దప్రభావం చూపెడుతున్నాయని అన్నారు. సోషల్ సైన్స్ డీన్ ఆచార్య టి.మనోహర్ సోషియాలజీ విభాగాధిపతి ఆచార్య టి.శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు పుల్లూరి సుధాకర్, డా.రమ, డా.అనితరెడ్డి, డా.చిర్ర రాజు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య వెంకట్‌నారాయణ, చరిత్ర టూరిజం విభాగాధిపతి డా.చిలువేరు రాజ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలోబోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రాజీనామా చేయాలి

**-మంద కుమార్ మాదిగ**

**హసన్ పర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**



ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ప్రవర్తించి, మాదిగల ఓట్లతో గెలిచిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా మాలలకు మద్దతుగా మాట్లాడినందుకు వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి దమ్ముంటే మళ్ళీ గెలవాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ సవాల్ విసిరాడు. శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారపు బిక్షపతి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంద కుమార్ మాదిగ మాట్లాడాడు. మాల సామాజిక వర్గమైన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి కట్టబెట్టడానికి వకాలత్ పుచ్చుకున్న ఎమ్మెల్యే నాగరాజు హైదరాబాద్‌లో మాలల సమావేశానికి హాజరై వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమాల ఫలితంగానే మాల, మాదిగల ఐక్యత పటిష్టమైనదని గుర్తు చేశారు. ఎమ్మెల్యే నాగరాజు మాదిగలను కాదని వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఏ గల్లీలో తిరగలేడని హెచ్చరించారు. దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి, మళ్ళీ గెలిచి తన నిజాయితీని నిరూపించుకోవాలని సూచించారు. 2018లో ఎస్సీ ఎస్టీ చట్టాన్ని బలపరుస్తూ వరంగల్ మహానగరంలో మందకృష్ణ మాదిగ నిర్వహించిన భారీ బహిరంగ సభను గుర్తుకు తెచ్చుకోమాని నాగరాజుకు సూచించారు. అదేవిధంగా ప్రజా గాయకుడు గద్దర్‌పై కాల్పులు జరిపినప్పుడు నాగరాజు ఎక్కడున్నాడని, ఆ సంఘటనను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. అదే సమయంలో మందకృష్ణ మాదిగ బహిర్గతంగా కాల్పుల సంఘటనను బహిర్గతంగా ఖండించి గద్దర్‌కు అండగా నిలిచాడని గుర్తు చేశాడు. ఇప్పటికైనా మాదిగలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు మందకృష్ణ మాదిగకు క్షమాపణ చెప్పి నియోజకవర్గంలో తిరగాలని, లేనిపక్షంలో మాదిగలు ఐక్యమై తనని ఎదుర్కొవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు దినేష్ మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు పుట్ట రవి మాదిగ, మహేందర్, ఆరెపల్లి పవన్, గద్దల సుకుమార్, బండారి సురేందర్, మేకల రమేష్, ఎర్ర రాము, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, అరవింద్, రాజారపు కిరణ్, వీరస్వామి, స్మారత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాట యోదుడు మన కొండా లక్ష్మణ్ బాపూజి

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల,ప్రభాతవార్త:**



ప్రజాపోరాట యోదుడు కొండా లక్ష్మణ్ బాపూజి అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.అచార్య కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి సందర్బంగా మాజీ ఎమ్మెల్యే ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆ సందర్బంగా ఆయన మట్లాడుతూ ప్రజా పోరాట యోదుడు మన కొండా లక్ష్మణ్ బాపూజి అని కొనియాడారు.1969లో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు.స్వాతంత్ర్య పోరాటం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ తెలంగాణ ఉద్యమం వరకు ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజి నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమన్నారు.తెలంగాణ రాష్ట్ర సాదనకు సాగిన సుదీర్ఘ ఉద్యమాన్ని కొండా లక్ష్మణ్ బాపూజి ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర సాదన కోసం కేసీఆర్ సారద్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆయన నివాసంలోనే పురుడు పోసుకుందన్నారు.రాష్ట్ర సాదన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ఆ మహనీయుడిని సమున్నతంగా గౌరవించిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిదులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**



తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి నేతృత్వంలో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభిస్తూ విద్యార్థినుద్దేశించి ప్రసంగించారు. ప్రకృతిలో కాలానికి అనుగుణంగా దొరికే పూలను పొందికగా పేర్చి పూజించడంలో మహిళల్లో ఉన్న సృజన కనబడుతుందన్నారు. పండుగ ద్వారా వచ్చే ఆనందం మనలో కలకాలం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య పి.అమరావేణితోపాటు ఆచార్య ఎస్.నరసింహచారి, డా.ప్రగతి, డా.ఫణీంద్ర, డా.బీఎస్ఎల్ సౌజన్య పాల్గొన్నారు.

## బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శం

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి యువతకు ఆదర్శం అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడిన అన్నారు. విశ్వవిద్యాలయ బీసీసెల్ సంచాలకులు డా.ఆకుతోట శ్రీనివాసులు అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియంలోని సెల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బ్రిటీష్ ప్రభుత్వానికి నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు, అసలు సిసలైన గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, పుల్లూరి సుధాకర్, డా.అనితరెడ్డి, డా.చిర్రరాజు, ఆచార్య కూరపాటి వెంకటనారాయణ మాట్లాడారు.కార్యక్రమంలో పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**నడికూడ,ప్రభాతవార్త:**



హన్మకొండ జిల్లా పరకాల నియోజక వర్గం నడికూడ మండలం సర్వాపూర్ గ్రామంలో అనారోగ్యంతో భాదపడుతున్న బీఆర్ఎస్ నాయకులు భోగి ఓదెలు,మోరె మల్లయ్య లను శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్బంగా వారి ఇరువురి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌జ్యోతి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడని, ప్రత్యేక తెలంగాణ సాధనలో తన పాత్ర కీలకమని, మలిదశ ఉద్యమంలో తన ఇంటిని దానం చేసిన గొప్ప మానవీయ వ్యక్తి అని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## వడుప్స వరంగల్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓకు సన్మానం

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



వరంగల్ మండల ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన గంప అశోక్ కుమార్, వరంగల్ ఖిలా ఎంఇఓగా బాధ్యతలు స్వీకరించిన వి.ప్రసాద్‌ను వడుప్స వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడుప్స (ట్రాస్మా) జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, ట్రస్మా జిల్లా సలహాదారులు పొన్నోజు చక్రపాణి, వడుస్స వరంగల్ జోన్ కార్యదర్శి వేల్పుగొండ శ్రీనివాస్, కోశాధికారి కూరపాటి మోహన్, జోన్ సలహాదారుల కొడిమెల రవి, వడుప్స వరంగల్ జోన్ ప్రతినిధులు నందాల చందర్‌బాబు, నర్సింహా మూర్తి, పిట్టల సురేష్, కూచన విశ్వేశ్వర్, కనుకుంట్ల వేణుగోపాల్, అనిల్, కరస్పాండెన్స్ పాల్గొన్నారు.

## 68వ ఎంసీఆర్సీ వార్షిక మహాసభ

**-సంఘ సభ్యులకు 3 కోట్ల బోనస్ విడుదల**

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**

భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ 68వ వార్షిక మహాసభ జరిగింది.



శుక్రవారం రోజున 68వ వార్షిక మహాసభకు 5291 సభ్యులు హాజరు కాగాముఖ్యఅతిథిగా సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్‌రెడ్డి హాజరై వ్యవస్థాపక అధ్యక్షులు అయిన అలిగిరెడ్డి కాశీ విశ్వనాథ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం సంఘం జిఎం వార్షిక నివేదికన చదివినానంతరం సంఘం అధ్యక్షులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం టు వచ్చిన లాభాలపై మూడు కోట్ల బోనస్‌ను ప్రకటించడం అయినదని ఏడు కోట్ల ఏడు లక్షల నికర లాభంతో సంఘం నడుస్తుందని అన్నారు. సంఘం సీనియర్ సభ్యులకు వృద్ధాప్య పెన్షన్ వెయ్యిరూపాయలు పెంచడమైందని రైతులు పండించే పంటపై సన్న రకాల ఆర్ఎన్ఆర్ బిపిటి క్వింటాకు 200 రూపాయలు, పత్తి క్వింటాకు 300 రూపాయల బోనస్ లోకల్ దొడ్డురకాలకు 100 రూపాయల బోనస్ సీడ్ దొడ్డు రకాలకు 125 రూపాయల బోనస్ రూపేనా చెల్లించుటకు తీర్మానించడమైనది అన్నారు. 2014 నుండి సంఘ సభ్యులకు కుటుంబ సభ్యులకు కంటి ఆపరేషన్లపై కోటి రూపాయల 87 లక్షల నిధులు ఖర్చు చేశామని ఈ సంవత్సరం 250 మందికి 15 లక్షల 47 వేల రూపాయలు సొంత నిధులతో ఖర్చు చేయడం అయిందని తెలిపారు. సంఘ సభ్యులు 160 మంది మరణించగా కోటి రూపాయల అప్పు మాఫీ చేసినట్లుగా సరాసరిగా ఒక్కరికి 1 లక్ష 50 వేల అప్పు మాఫీ జరిగిందని అన్నారు. మరణించిన 138 సభ్యుల దహన సంస్కారాలకు 26 లక్షలు నిధులు ఖర్చు చేసామని అన్నారు. సంఘ సభ్యుల పిల్లల ఉన్నత విద్య ప్రోత్సాహకంగా 2023 - 24 సంవత్సరం 13 లక్షల రూపాయలను అందించామని 16 సంవత్సరాల నుండి 1136 మంది పిల్లలకు 90 లక్షల రూపాయలు ప్రోత్సాహకాలుగా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిఎం మార్పాటిరామ్‌రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు కడారి ఆదాంతో పాటు ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ముల్కనూర్ ఎస్సై సాయిబాబు వంగర ఎస్సై దివ్య వేలరు ఎస్సై సురేష్ కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు కళల్లోకూడా రాణించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :*




విద్యార్థులు విద్యతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రతీ సంవత్సరం జాతీయస్థాయిలో జనవరి 12నుంచి 16వ తేదీవరకు యువజన వారోత్సవాలు నిర్వహిస్తారు. ఈనేపథ్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాస్థాయి యువజనోత్సవాలు స్థానిక జూబ్లీహిల్స్ ఫంక్షన్‌హాల్‌లో జరిగాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన యువ కళాకారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలిగి వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతీ యువకుల్లో దాగి వున్న సాంస్కృతిక కళానైపుణ్యాలు బహిర్గతం అవుతాయన్నారు. ఇక్కడ నిర్వహించే వివిధ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయికి పంపించి ఆ తరువాత రాష్ట్రస్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులను జనవరి 12నుంచి 16వరకు జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనడానికి పంపించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కలిగిన యువతను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువతలో ఆసక్తిని మరింతగా ప్రేరేపిస్తూ భవిష్యత్‌లో గొప్ప కళాకారులను జిల్లాకు అందించే అతిగొప్ప కార్యక్రమమే ఈ యువజనోత్సవాలు అని కలెక్టర్ తెలిపారు. చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దే తల్లిదండ్రులను, టీచర్లను కలెక్టరన అభినందించారు. ఇలాంటి కళాత్మక పోటీల ద్వారా విద్యార్థుల భవిష్యత్‌కి మంచి పునాదితోపాటు ధైర్యం, స్నేహభావాలే ప్రతిభపాటవాలు పెంపొందుతాయని అన్నారు. అంతేగాకుండా ఇలాంటి పోటీల్లో పాల్గొన్నప్పుడు ఇచ్చే సర్టిఫికెట్‌లు వివిధ రకాల పోటీ పరీక్షల సమయంలో ఉద్యోగాల ఎంపికప్పుడు, అడ్మిషన్, ఇంటర్వ్యూ తదితర ప్రక్రియలో చాలా ఉపయోగపడుతాయన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించి అభినందించారు. యువజనోత్సవాలలో భాగంగా జానపద నృత్యం, జానపద పాటలు, కవిత్వం, వ్యాసరచన, పెయింటింగ్, హస్తకళలు, వస్త్రాలు తదితర అంశాలలో పోటీలు నిర్వహించి యువ కళాకారులను జిల్లాస్థాయిలో ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

# బాపూజీ కృషి భావితరాలకు నిత్యస్ఫూర్తి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



దేశ సేవకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి భావితరాలకు నిత్యస్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శుక్రవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ మనకెంతో ఆదర్శం అని, చేనేత ఉత్పత్తుల క్రయ విక్రయాల కోసం మొట్టమొదటగా సహకార సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. స్వదేశీ వస్త్రాల ప్రాముఖ్యతను తెలియచేస్తూ చేనేత సంఘాలను బలోపేతం చేశారన్నారు. ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా కూడా నిరంతరం ప్రజాసేవకోసం తపించిన బాపూజీ ఆశయ సాధనకు అందరం కృషిచేయాలన్నారు. బాపూజీ చరిత్ర భావితరాలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా సంబంధిత పుస్తకాలను మన జిల్లా గ్రంథాలయంలో అందుబాటులో పెడుతామన్నారు. ప్రతీనెలా జరుగుతున్న మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా వారి గురించి మనకు ఎన్నో విషయాలు తెలుస్తున్నాయని, ఇలా నిత్యం వారిని స్మరించుకోవడం మంచి అవకాశం అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి రవీందర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేయ్

**- ప్రజాక్షేత్రంలోకి రా.. తేల్చుకుందాం..**

**- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సవాల్**

*రఘునాథపల్లి, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :*



కేసీఆర్‌కు నమ్మక ద్రోహం చేసిన కడియం శ్రీహరి రాజ్యాంగం పట్ల నీకు గౌరవం ఉంటే... దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రా.. డిపాజిట్లు ఎవరికి దక్కుతాయో తేల్చుకుందాం అంటూ స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సవాల్ విసిరారు. శుక్రవారం బీఆర్‌ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్లకుమార్ గౌడ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో జరిగిన పరిణామాల నేపథ్యంలో కేసీఆర్‌ను నమ్ముంచి కడియం బీఆర్‌ఎస్ పార్టీ తరుపున పోటీ చేయగా బీఆర్‌ఎస్ పార్టీని కార్యకర్తలు గ్రామగ్రామాన అహర్నిశలు కష్టపడి గెలిపిస్తే బీఆర్‌ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కేసీఆర్ నమ్మకాన్ని వమ్ముచేసి తన స్వార్థ ప్రయోజనాలకోసం కడియం శ్రీహరి కాంగ్రెస్‌పార్టీలో చేరాడని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. గత ఎన్నికల పరిణామాల దృష్ట్యా నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలు కానీ ఉప ఎన్నికలు కానీ ఎన్నికలు ఏవైనా సరే నియోజకవర్గంలో గులాబీ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కేటీఆర్ ఆలోచనలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతం కొరకు నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన కమిటీలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్‌పార్టీ అధికార ప్రతినిధిగా గవ్వాని నాగేశ్వర్‌రావు, రఘునాథపల్లి మండల కోఆరినడనేటర్‌గా ముసిపట్ల విజయ్, మండల అధికార ప్రతినిధిగా నూనెముంతల యాకస్వామిని నియమించడం జరిగింది. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మారపాక రవి, నియోజకవర్గ నాయకుడు కట్ట మనోజ్‌రెడ్డి, లీగల్‌సెల్ కన్వీనర్ లొక్కుంట్ల సృజన్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

*రఘునాథపల్లి, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :*

మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన ఆమనగంటి కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 2001-02 సంవత్సరం టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.32వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

# బాపూజీ పోరాట జీవితం అందరికి ఆదర్శం

*పాలకుర్తి, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండల కేంద్రంలోగల రాజీవ్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ స్థలం వద్ద జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు డా.మేడారపు సుధాకర్ సభకు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి హాజరై పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణకు కొండా లక్ష్మణ్ బాపూజీయే అసలైన బాపూజీ అని, దేశానికి గాంధీజీ బాపూజీ ఐతే తెలంగాణకు మాత్రం కొండా లక్ష్మణ్ అని కొనియాడారు. ఆయన నిస్వార్థ పోరాట జీవితం అందరికి ఆదర్శం అన్నారు. బాపూజీ త్యాగనిరతి భావితరాలకు స్ఫూర్తిదాయం అన్నారు. బాపూజీకి పాలకుర్తితో విడదీయలేని అనుబంధం ఉందని, అతిచిన్న వయసులోనే ఆయన న్యాయవాదిగా పోరాట యోధుల కేసులను ఉచితంగా వాదించి గెలిపించారని, బాపూజీ జీవిత చరిత్ర పాఠ్యాంశం కావాలన్నారు. చిలుకమారి వెంకటేశ్వర్లు, పెనుగొండ వెంకటేశ్వర్లు, కాటబత్తిని రమేష్, చిలుకమారి సోమేశ్వర్, చిదురాల ఎల్లయ్య, కూరపాటి సుదర్శన్, సోమేశ్వర్, రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ, పోగుశ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, ధనుంజయ్, శ్రీరామ్‌సుధాకర్, శ్రీనివాస్, చిరంజీవి, నాగేశ్వర్, భార్గవ్, సునీల్, ఉప్పలయ్య, శ్రీనివాస్, శ్రీధర్, విజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల దినోత్సవంలో హక్కులపై ర్యాలీ

*జనగామ టౌన్, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :*



వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా చేపట్టిన వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జనగామ పట్టణంలోని నెహ్రూపార్కు నుంచి జనగామ చౌరస్తా వరకు వయోవృద్ధుల హక్కులకోసం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జనగామ ఆర్డీవో డి.కొమురయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జనగామ చౌరస్తాలో వారితో ప్రతిజ్ఞ చేయించారు. జనగామ ఏసీపీ పార్థసారథి, ఎస్ఐ చెన్నకేశవ, జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, డీఎంహెచ్ఓ రవీందర్‌గౌడ్, జడ్పీ సీఈవో సరిత, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అసోసియేషన్ సభ్యులు, సీడీపీవో రమాదేవి, అనాథ వృద్ధ ఆశ్రమాల నిర్వాహకులు లక్ష్మణ్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, సఖి రేణుక, డీసీపీయు సిబ్బంది, సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు, ఏబీవీ జూనియర్ కాలేజీ విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, జిల్లాసంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- రోడ్డుభద్రత నియమ నియబంధనలు పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సంబంధిత అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్నిరకాల భద్రత చర్యలు తీసుకోవాలని శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో రోడ్డు భద్రత కమిటీ సమావేశంను డీసీపీ రాజమహేంద్రనాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సంబంధిత అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని అతివేగం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. జిల్లా ఆరంభం అయ్యేదగ్గరి నుంచి ముగింపు ప్రాంతం వరకు పోలీస్, నేషనల్ హైవే మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్‌చేసి ప్రమాదాలు తరుచు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించాలన్నారు. అలాగే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సి న చర్యలకు సంబంధించి నివేదికను వదిరోజుల్లో అందించాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ముఖ్యప్రదేశాలలో ప్రమాద సూచికలు, మలుపుల వద్ద స్పీడ్ లిమిట్ సూచికలు తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లా మీదుగా వెల్లుతున్న నేషనల్ హైవే ప్రధాన రహదారి మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపైన నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల కాలేజ్ యాజమాన్యం యువతకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి, జనగామ వర్ధన్నపేట ఏసీపీలు, మున్సిపల్ కమిషనర్, నేషనల్‌హైవే, పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

నర్సంపేట, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ రాజేష్ కుమార్, అకౌంటెంట్ రజిని, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు విజయ్ కుమార్, బత్తిని రాజేందర్, ముల్కల వినోద సాంబయ్య, మున్సిపాలిటీ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



దుగ్గొండిలో....: ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళిదాస్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో శుక్రవారం ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. ఉద్యమాల సారథి తెలంగాణ ఉద్యమం కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. రజకారుల కోసం పోరాటాలు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, ఊర్మిళ, ఇంద్రసేనారెడ్డి, మన్నెం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## కర్తవ్య నిర్వాహణ పారదర్శకంగా ఉండాలి

### -నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్



నల్లబెల్లి, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా పోలీసుల కర్తవ్య నిర్వాహణ పారదర్శకంగా ఉండాలని, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు తనిఖీ చేయడంతో పాటు పోలీస్‌స్టేషన్ పరిసరాలను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలకు సేవకులని, ఆ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. నమోదు చేసిన కేసులను పెండింగ్‌లో లేకుండా చూడాలని, ఆయన ఆదేశించారు. అనంతరం సిబ్బంది ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట గ్రామీణ సీఐ ఎం.సాయిరమణ, స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికుడికి పరామర్శ

దుగ్గొండి, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల రాజు అనే గీత కార్మికుడు తాడిచెట్టు పై నుంచి పడి కాలువిరిగింది. శుక్రవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన రాజుగౌడ్‌ను ఎలా జరిగింది. వివరాలు అడిగి బీసీ కార్పొరేషన్ అబ్కారి శాఖకు పంపించడం జరుగుతుందన్నారు. గాయపడిన రాజుగౌడ్‌కు ప్రభుత్వం ఆసుపత్రి ఖర్చులు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పొగాకు కృష్ణమూర్తిగౌడ్, మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు కక్కెర్ల సాంబయ్యగౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు పొగాకు వెంకటేశ్వర్లుగౌడ్, బొమ్మగాని సదానందంగౌడ్, ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, పొగాకు మొగిళి, పొగాకు సమ్మాలుగౌడ్, పొగాకు సమ్మయ్యగౌడ్, నర్సంపేట మండల మోకు దెబ్బ కార్యదర్శి దూపటి కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన సరళ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



చెన్నారావుపేట మండలంలోని మండల విద్యావనరుల కేంద్రంలో నూతన విద్యాశాఖాధికారిగా బైరి సరళ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంఈఓగా ఒక రత్నమాల వ్యవహరించగా ఇటీవలే ప్రభుత్వం సీనియర్ గెజిటెడ్ హెచ్ఎంలను ఎంఈఓగా నియమించింది. దీంతో ప్రస్తుతం మండలంలోని జల్లి హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంగా పని చేస్తున్న సరళ ఎంఈఓగా నియమించబడింది. ఈ క్రమంలో కార్యాలయంనకు చేరుకొని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ మాట్లాడుతూ అందరూ హెచ్ఎంలు ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది అంత అంకితభావంతో పని చేయాలని తెలిపారు. కాగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓను మండలంలోని పలు పాఠశాల హెచ్ఎంలు ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో మనుపాటి పాపమ్మ, తేజావత్ జయ, బోయినపల్లి ప్రభాకర్ రావు, అంగోతు భద్రయ్య, పుల్లూరి జగన్మోహన్, పెద్ది వెంకటేశ్వర రావు, పిండింటి బాలాజీరావు, తగరం యాకయ్య, పూజారి సురేందర్ గౌడ్, బానోతు వెంకన్న, పడిదం కట్టస్వామి, ఉమాశంకర్, వరుపాటి సుధాకర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, పోలేపల్లి రవి, మోతే ఇంద్రసేనా రెడ్డి, నాంపెల్లి విజేందర్, సరోజ, మరియు ఎంఆర్సి సిబ్బంది అశోక్, పిటిఐ ఇందిరా, ఐఈఆర్‌పిలు శ్రీనివాస్, రాజేష్, సిఆర్పీలు, శ్రీనివాస్, రాజేష్, ఆర్పీలు, సంపత్, స్వామి, బాలు, హేమలత, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిన ఉద్యమకారులు

నర్సంపేట, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో నేడు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి నర్సంపేట నియోజకవర్గం నుండి దార్ల రమాదేవి ఆధ్వర్యంలో బైరి తిరుపతి రెడ్డి, పలిగిల్ల యాదగిరి, గ్రంథాలయ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, దోనాల రవి, బొల్ల స్వామి, పల్నాటి సాంబయ్య, పెండ్యాల కృష్ణ, వల్లెపు శ్రీనివాస్, నందగిరి రజనీకాంత్, మల్లాడి వీరారెడ్డి, వీరా సింగ్, గణేష్ నాయక్, సురేందర్ నాయక్, బోట్ల పవన్, జైపాల్ రెడ్డి, సంగం మహేందర్ తదితరులు వివిధ సంఘాల నుండి సుమారు 10మంది ఉద్యమ పోరు బిడ్డలు నర్సంపేట గెస్ట్ హౌస్ దగ్గర కలిసి ర్యాలీగా సికింద్రాబాద్ తరలి వెళ్లారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250గదరపు గజముల ఇంటి స్థలముతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ప్రతి ఉద్యమకారునికి నెలకు 25వేల పెన్షన్ సౌకర్యం, ప్రభుత్వ గెజిట్‌తో ప్రశంస పత్రాలు మరియు బస్సు రైలు పాసుల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఉద్యమకారుల డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. లేదంటే ఉద్యమాలు మాకు కొత్తకాదు మరో ఉద్యమానికి సిద్ధపడుతామని తెలిపారు.

నల్లబెల్లిలో....: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనం సన్మాన కార్యక్రమానికి శుక్రవారం నల్లబెల్లి మండల నాయకులు బయలుదేరారు. ముందుగా మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం ముందు ఘన నివాళి అర్పించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే నా జన్మ హక్కు అని నినదించిన ప్రజాకవి, కాళోజి నారాయణరావు, తెలంగాణ ఏర్పాటు ఉద్యమ యుద్ధ నౌక గద్దర్‌ను, తెలంగాణ జాతిపిత ప్రొఫేసర్ జయశంకర్‌సార్‌ను వారు గుర్తు చేయడంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. అనంతరం హైదరాబాద్‌కు ఉద్యమకారులు బయలుదేరారు.

## పిఆర్‌టియు తెలంగాణ అధ్యక్షులుగా దస్రు

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



నల్లబెల్లి మండల పిఆర్‌టియు తెలంగాణ అధ్యక్షుడిగా దరావత్ దస్రు, ప్రధాన కార్యదర్శిగా గద్దం శోభను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక సంగీత ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో భోజన విరామం సమయంలో పిఆర్‌టియు తెలంగాణ శాఖ ఎన్నికలను నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దస్రు మాట్లాడుతూ పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ నేతృత్వంలో గత పది సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ ప్రమోషన్, బదిలీలు, లెఫ్ట్ ఓవర్ ఖాళీలు 317 లాంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయులకు సహకారం అందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

### -ఎస్ఐ రాజేష్ రెడ్డి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఎస్సై రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు మండలాల 68వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ క్రీడల శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో రాణించి ఎంతోమంది ఉన్నత శిఖరాలు చేరుకున్నారన్నారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు యువకులు పట్టుదలతో ముందుకు రావాలన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పాఠశాల హెచ్ఎం సరళ, వ్యాయామ ఉపాధ్యాయుడు భిక్షపతి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగర్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమావేశాన్ని జయప్రదం చేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) నేడు వరంగల్ పట్టణంలో జరుగబోయే ఏఐఎఫ్‌డివై రాష్ట్ర స్థాయి యువజన విస్తృత స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని, ఏఐఎఫ్‌డివై డివిజన్ నాయకుడు మార్త నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శుక్రవారం సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని బస్టాండు కూడలిలో ఆవిష్కరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ విప్లవ యువకిశోరం సహీద్ భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా నేడు వరంగల్‌లోని ఓంకార్ భవనంలో ఏఐఎఫ్‌డివై రాష్ట్ర స్థాయి యువజన విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని దీంతో పాటు నిరుద్యోగ సమస్యల నిర్మూలన, ఉద్యోగ, ఉపాధి కల్పన, క్రీడాభివృద్ధి అందరికి ఉచిత విద్య, వైద్యం, సమగ్ర యోజన అభివృద్ధికి సరైన విధి విధానాన్ని అవలంభించే విధంగా ప్రభుత్వంపై పోరాడేందుకు ఈ సమావేశం కార్యాచరణ రూపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి యువతీ యువకులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య, రాకేష్, శ్యామ్, అఖిల్‌కుమార్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం పనిచేయాలి

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త*

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి గొప్ప చరిత్ర ఉందని, నిస్వార్థపరుడు నిజాయితీ పరుడని ఆయన ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ 1952లో తొలిసారిగా ఎంఎల్ఎగా ఎన్నికై సుమారు ఐదు సార్లు ఎంఎల్ఎగా, మంత్రిగా ఉండి తెలంగాణ మనోభావాల కోసం ఢిల్లీలో నిరాహారదీక్ష చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను ఏర్పాటు చేయాలని 1969లో మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం గుర్తించి జయంతిని అధికారికంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడని, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుని ఆశయాలు తరతరాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి శైలజ, అన్ని శాఖల అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కోలిండియా పోటీలలో బంగారు పతకం సాధించిన శ్రీనివాసరెడ్డి

*భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త*




కోలిండియా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఒరిస్సాలో జరుగుతుండగా భూపాలపల్లికి చెందిన కేటికే 6వ గనికి చెందిన కోల్‌కట్టర్ శ్రీనివాసరెడ్డి బంగారు పతకంను సాధించారు. 93 కిలోల పవర్ లిఫ్టింగ్ విభాగంలో మొత్తం 595 కిలోల బరువు ఎత్తి బంగారు పతకంను సాధించారు. ఈ సందర్భంగా సింగరేణి జీఎం పర్సనల్ సామ్యుల్ సుధాకర్, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ ఇతర అధికారులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మారుతి, సింగరేణి టీం మేనేజర్ శ్రావన్‌కుమార్, టీం కోచ్ రమేష్, టీం అబ్జర్వర్ పర్స శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

## అర్హత కలిగిన ప్రతి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేస్తాం

*భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త*



అర్హత కలిగిన ప్రతి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేస్తామని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం జడ్పీ కార్యాలయంలో దివ్యాంగులకు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలిమ్ కో కంపనీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన దివ్యాంగుల సహాయ ఉపకరణాల రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎంఎల్ఎ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. అర్హత కలిగిన వారందరికి ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, సిడిపిఓ అవంతి పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

*నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, గురుకులాలకు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక నర్సంపేట పట్టణంలోని ఆర్డీఓ ఆఫీసులో ఏవోకి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, సాయికుమార్, వరుణ్, అజయ్, రాకేష్, కిరణ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

*భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం వర్తక వాణిజ్య సంఘాలు, అభిమానులతో సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో అవగాహన సదస్సు పట్టణంలోని శ్యామల గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్‌రావు మాట్లాడుతూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం వలన దొంగతనాలను నియంత్రించటం జరుగుతుందని, ఇందు కోసం ప్రతి చోటా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం ద్వారా నిరోధించటం జరుగుతుందన్నారు. ప్రతి చోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటం ద్వారా అనేక సౌకర్యాలు ఉన్నందున ఇందు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. సిఐ నరేష్‌కుమార్, ఎస్ఐలు సుధాకర్, రమేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యేండ్లు గడుస్తున్నా హైలెవల్ బ్రిడ్జినిర్మాణానికి అతిలేదు గతిలేదు

### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్

*గార్ల, సెప్టెంబర్27 ప్రభాతవార్త:*



అత్యవసర, నిత్యవసర, విద్య, ఉద్యోగ, కూలీపనుల కోసం నిత్యం మండల కేంద్రానికి రాకపోకలు సాగించాల్సి ఉండగా వర్షాలు కురిస్తే చాలు సరియైన రహదారి మార్గం లేక రాకపోకలు నిలిచిపోతూ ప్రజలు అరిగోసలు పడుతుండగా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడ లేకుండా వ్యవహరిస్తు యేండ్లు గడుస్తున్నాయే గాని హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అతీగతి లేకుండా పోయిందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తు శుక్రవారం చెక్డ్యాం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని దశాబ్దకాలంపైబడి నుండి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు, ఆందోళనలు, పాదయాత్రలు చేపట్టినా, ప్రతియేటా ప్రజలు వరద ప్రవాహానికి ప్రమాదాల భారిన పడిన ప్రభుత్వాలలో చురుకు, చలనం లేకుండా పోయిందన్నారు. పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని జోరుగా వర్షాలు కురుస్తున్నా లెక్కచేయక అనేకమార్లు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాఖాల యేటివద్ద నిరసన, ఆందోళనలు చేపట్టడం పరిపాటేనని ప్రభుత్వాలు చులకభావంతో నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఏర్పడిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా చిత్తశుద్ధి చూపి స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, అధికార పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి ప్రణాళికలు, నిధులు మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడానికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు దూపాటి జనార్ధన్, నాయకులు, తదితరులున్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త*



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం సయ్యద్ హబీబ్‌హుస్సేన్ హాజరై చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సన్మానం

*భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని స్టోర్‌లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు బెజ్జంకి దుర్గారావును కన్నెబోయిన గట్టయ్య, చంద్రగిరి శంకర్ తదితరులు ఘనంగా సన్మానించారు. స్టోర్‌లో జరిగిన కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికుడు బెజ్జంకి దుర్గారావు దంపతులను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులందరికి లాబాల వాటా కింద సింగరేణి యాజమాన్యం ప్రకటించిన రూ. 5 వేలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు, ఐలయ్య, ఎండి అంకూష్, వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్రీనివాస్, పి రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# వేల సంవత్సరాలైనా మట్టిలో కరగని ప్లాస్టిక్

**-ఎవరికి వారె కాటన్ బ్యాగులు ఉపయోగించుకోవాలి**

**-మానుకోటను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**



*మహబూబాబాద్, సెప్టెంబర్27, ప్రభాతవార్త:*
వేల సంవత్సరాలైనా మట్టిలో కరగని ప్లాస్టిక్‌ను ఉపయోగించకుండా మహబూబాబాద్ జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్దిదిద్దుటలో ప్రతి ఒక్కరు ముందుండాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి వినూత్న వేషాధారణ చేపట్టి ప్లకార్డులను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డిఎంసి బి.విజయతో కలసి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ఎవరికి వారే స్వచ్ఛందంగా కాటన్, గొనె సంచులను ఉపయోగించి ప్లాస్టిక్‌ను తరిమికొట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడకంతో కాన్సర్ వచ్చే ప్రమాధం ఉందన్నారు. అంతేగాకుండా ఆరోగ్యానికి తీవ్ర నష్టం కల్గించే ప్లాస్టిక్ మన దరికి చేరకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే రోగాల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. వాతావరణం కాలుష్యానికి గురికాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈలు సురేష్, కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ క్రాంతి, మెప్మా సిఎల్ఆర్‌పి ఉమ, మెప్మా ఆర్‌పిలు మంజుల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐఎఫ్‌టివో ఉపాధ్యక్షురాలిగా నూకల గీత

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్27, ప్రభాతవార్త:*



అఖిల భారత ఉపాద్యాయ సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షురాలిగా మహబూబాబాద్‌కు చెందిన నూకల గీత ఎన్నికైంది. ఈ మేరకు వారి స్నేహితులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు మాట్లాడుతూ గత ఇరవై ఏళ్లుగా ఉపాద్యాయ వృత్తిలో ఉంటూ ఎందరో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. మరోవైపు వారసత్వంగా వచ్చిన పోరాట స్పూర్తి, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని పిఆర్‌టియు రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ మహిళా సాధికారత కోసం అనుక్షణం పోరాటం చేస్తుందని కొనియాడారు. ఓ మహిళగా ఉన్నత పదవుల ద్వారా జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం మాలాంటి స్నేహితులకు, మానుకోటకు గర్వకారణం అన్నారు. తన జీవిత ప్రస్థానంలో మరెన్నో విజయాలు, మైలురాళ్లు దాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జన్నారెడ్డి శ్రీనివాస్, ఆకుల హైమావతి, ఆగుర్తి రాజేందర్, శోభ, శ్రీనివాస్, రవికుమార్‌రెడ్డి, రామరాజు మేనక, మన్వితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల దర్గయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

*కురవి, సెప్టెంబర్27, ప్రభాతవార్త:*
సిపియం సీనియర్ నాయకులు, బలపాల గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల దర్గయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దర్గయ్య పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. చదువు లేనప్పటికి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారి పరిష్కారానికి నిరంతరం కృషిచేశారన్నారు. ఆయన వెంట శెట్టి వెంకన్న, ఆకుల రాజు, సూర్ణపు సోమయ్య, రాజన్న, వీరయ్య, అశోక్, రామ్మూర్తి, మోహన్, కోటయ్య, సుధాకర్, మల్సూర్, కిషన్‌నాయక్, సైదులు, మనోహర్, మల్లయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య, వెంకన్న, మోహన్‌రావు, నాగేశ్వర్‌రావు, రవి, వెంకటనారాయణ, బాదావత్ బిక్కునాయక్, లింగయ్య, నాగేశ్వర్‌రావు, నాగన్న, రమేష్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రక్తహీనతను అదిగమించేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

**-తహశీల్దారు సైదులు**

*మరిపెడ, సెప్టెంబర్27, ప్రభాతవార్త:*



రక్తహీనత నుండి పిల్లలు బయట పడడానికి ఆకుకూరలు, కూరగాయాలు, పాలు, పండ్లు, బాలామృతం, చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో మరిపెడ సిడిపివో ఎల్లమ్మ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రసన, గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి వివిధ చిరుధాన్యాలను, పిండివంటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పిల్లలతో పాటు గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారాన్ని అందించినట్లైతే వారు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు బాల్యవివాహాలు చేయెద్దన్నారు. బాల్య వివాహాలతో అనేక నష్టాలు సంభవిస్తాయని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, పద్మ, రాణి, శ్రీదేవి, కవిత, షకీరాబేగం, మండలంలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## రుణమాఫి కాని రైతులు అధైర్యపడొద్దు

*బయ్యారం, సెప్టెంబర్27, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫి లో రుణమాఫి కాని రైతు లు అధైర్యపడొద్దని సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిఈవో అనూష అధ్యక్షతన జరిగిన రైతు జనసభలో వారు పాల్గొని మాట్లాడుతూ సంఘంలో 9వేల మంది రైతులున్నారని 2లక్షల రుణమాఫి అయిన వారికి తిరిగి రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతుల నుండి సంఘం అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించారు. మండలంలో ప్రధాన సమస్య గతంలో పహాణిపై రుణం పొంది రుణమాఫి విషయంలో రైతు పట్టాలు ప్రమాణికంగా తీసుకుంటున్నారని దాన్యం అమ్మకాల్లో ఇదే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిటర్ శ్రీనివాస్‌బాబు, ఏవో రాంజీ, డైరెక్టర్‌లు శ్రీనివాస్, భాస్కర్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మరిపెడ, సెప్టెంబర్27.1*



మహబూబాబాద్ జిల్లాను నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తూ.. మరిపెడ పోలీసులకు నమ్మదగిన సమాచారం మేరకు గాలివారి గూడెం స్టేజ్ వద్ద మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇన్నోవా కారు తారసపడగా దానిని ఆపి తనిఖీ చేయగా కారులో 61పాకెట్‌లు, 127కిలోల ఎండుగంజాయి ఉందని దీని విలువ 31.75లక్షలు ఉంటుందన్నారు. కారును, గంజాయి పాకెట్‌లను స్వాదీన పర్చుకొని చత్తిస్ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కుంట మండల కేంద్రానికి చెందిన సోడి నాగేశ్వర్‌రావును అరెస్ట్ చేశారు. భద్రాచలం సమీపంలో సీలేరు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి గంజాయిని హైద్రాబాద్ విక్రయించడానికి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితులను పట్టుకున్న పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేశారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవితాలను గడుపుకోవాలని తక్కువ టైంలో డబ్బులు సంపాదించడం కోసం అక్రమాలకు పాల్పడి కటకటాల పాలు కావొద్దని అన్నారు. ఈ సమావేశంలో సెకండ్ ఎస్సై సంతోష్‌కుమార్, ట్రైనీ ఎస్సై జి.అశోక్, పోలీస్ సిబ్బంది లింగయ్య, వాల్య, క్రాంతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను ఉపయోగించుకోవాలి

**-సిడిపివో లక్ష్మి**

*కురవి, సెప్టెంబర్27, ప్రభాతవార్త:*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం అంగన్వాడి సెంటర్‌లలో పౌష్టిక ఆహారం అందిస్తున్నారని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని బలపాల సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషక మహోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఆర్దిక పరిస్థితుల కారణంగా పిల్లలకు పోషకాహారం అందించలేకపోతున్న తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు రక్తహీనత, కిషోర బాలికలకు కౌన్సిలింగ్ ఇస్తూ అంగన్వాడి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన హెడ్‌కానిస్టేబుల్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్27, ప్రభాతవార్త:*



మండలంలోని లక్ష్మిపురం గ్రామానికి చెందిన భూక్య మౌనిక వీడియో కాల్స్‌లో ఫోన్ మాట్లాడుతూ పట్టణంలోని రైల్వేస్టేషన్ పట్టాలపై ఒ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గమనించిన హెడ్ కానిస్టేబుల్ మన్సూర్ అలీ జిఆర్‌పి పోలీసుల సహకారంతో ఆమెను రక్షించాడు. కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె తెలిపారు. కాగా ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పోరాట స్ఫూర్తి మరువలేనిది

తొర్రూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



పద్మశాలి ముద్దుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తి మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రకంలో మండల పద్మశాలి సంఘం, బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక విశ్రాంతి భవనం ఎదురుగా ఉన్న బాపూజీ విగ్రహానికి ఝాన్సీ రెడ్డి, పూలమాల వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమాలను చవిచూసిన మహనీయుడని, తెలంగాణ విమోచన కోసం నిజాం నిరంకుశ తత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక తెంగాణ రాష్ట్రం కోసం తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉత్సహంగా పాల్గొని పోరాడిన మహనీయుడని, బహుజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. పద్మశాలి కులస్తుల అబివృద్ధి కోసం ప్రభుత్వం నిశ్చయంతో ఉందని, పాలకుర్తి నియోజకవర్గంలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో పద్మశాలీలకు కమ్యూనిటీ భవనానికి స్థలం మంజూరు చేయాలని పద్మశాలిలు, కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి విగ్రహ కమిటీ కన్వీనర్ గద్దం ఈశ్వర్ మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, కోప జిల్లా అధ్యక్షులు బుధారపు శ్రీనివాస్ కౌన్సిలర్లు భూసాని రాము, నర్కుటి గజానంద్, ఎన్నమనేని శ్రీనివాస్, కర్నె నాగరాజు, ధరావత్ జైసింగ్, దళితరత్న గుండాల నర్సయ్య, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి కందగట్ల సోమశేఖర్, జిల్లా నాయకులు కూరపాటి సోమయ్య, చిట్యాల శంకర్, కూరపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్, పట్టణ పద్మశాలి నాయకులు రేగొండ వెంకటేశ్వర్లు, యవజన సంఘం నాయకులు కూరపాటి జగన్, కొండ్లె ఉమేష్, కొడ్లె పూర్ణచందర్, మోతె విక్రమ్, మహిళా సంఘం నాయకులు చిదిరాల ఉమ, మోతె మమత, రేఒగొండ అంజలి, ఉష, పద్మ పరమేష్, ఉప్పలయ్య, జనార్ధన్, ఎనగందుల సంతోష్, చిలుకమారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## నిందితుడు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు : సిఐ

ఇనుగుర్తి, సెప్టెంబర్27, ప్రభాతవార్త




మంత్రాల నెపంతో వ్యక్తిని హత్యచేసిన సంఘటనలో నిందితున్ని అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు తొర్రూరు సిఐ జగదీష్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి...ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్య (60) తండ్రి రామయ్య అనే వ్యక్తిని మంత్రాలు చేశాడనే అనుమానంతో శుక్రవారం అదే గ్రామానికి చెందిన మల్లం రాజు తండ్రి వెంకటనర్సు చిన్నముప్పారం గుడివద్ద మంచం కాలుతో తలపై కొట్టిచంపాడని అతని కుమారుడు మల్లం రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని సంఘటన స్దలానికి వెళ్ళి విచారించి మల్లం రాజును అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## కొండా లక్ష్మణ్‌బాపూజి జయంతి వేడుకలు

చిన్నగూడూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని స్థానిక దాశరథి ప్రాంగణం వద్ద తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజి 109వ జయంతి వేడుకలను మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు దాసరి నరేందర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజి తెలంగాణ కోసం విరోచిత పోరాటం చేసి తన మంత్రి పదవికి రాజీనామ చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆడపు వెంకన్న, కోశాధికారి పులిపాటి నాగన్న, కుసుమ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకన్న, కోట వెంకన్న, కర్ణాకర్, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరికి యత్నం

చిన్నగూడూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త



చిన్నగూడూరు, పగిడిపల్లి గ్రామాల మద్య ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని దుండగులు చోరికి యత్నించారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న ఆయిల్, విద్యుత్ సామాగ్రిని దొంగలించడం జరిగింది. దాదాపు 60వేల వరకు నష్టం జరిగిందని చిన్నగూడూరు మండల విద్యుత్ ఏఈ నవ్య తెలిపారు. ఈ మేరకు చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

## జాతీయ సాహితీ పురస్కారం

తొర్రూరు, సెప్టెంబర్ 27, ప్రభాతార్త



పట్టణానికి చెందిన సాహితీ వేత్త, సామాజిక కార్యకర్త దొనికెన కుమార స్వామికి అరుదైన గౌరవం దక్కింది. సాహితీ రంగం లో కుమారస్వామి చేస్తున్న కృషిని గుర్తించిన హైదరాబాదుకు చెందిన ఫ్రెండ్షిప్ మనిస్ట్రీన్ సంస్థ అలూరి కరుణమ్మ స్మారక జాతీయ సాహితీ కళాసేవ పురస్కారం-2024 అందించి గౌరవించింది. తాజాగా హౌదరాబాదులోని మిమాయత్ నగర్‌లో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కుమరస్వామి జాతీయ పురస్కారాన్ని అలూరి విల్సన్ చేతుల మీదుగా దొనికెన పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారం నా బాధ్యతను పెంచిందని, రానున్న రోజుల్లో మరిన్ని రచనలు చేయడానికి ఈ పురస్కారం దోహదపడుతుందని కుమారస్వామి తెలిపారు. విద్యారంగంలో ఉపాధ్యాయుడిగా పనిచేఇస ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన కుమరస్వామి సాహిత్య రంగంలోనూ తన ప్రతిభను కనబరిచాడు. ఆయన సాహిత్య కృషిని గుర్తించిన అమెరికాకు చెందిన తానా సాహితీ సంస్థ ప్రశంసా పత్రాన్ని అందించింది సామాజిక, వర్తమాన అంశాలపై కుమారస్వామి అనేక రచనలు చేసి గుర్తింపు పొందాడు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా : ఝాన్సీరెడ్డి

తొర్రూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటాయని కాంగ్రెస్ పార్ట పాలకుఇర్త నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య జ్వరంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇటీవల ఇంటికి రాగా, కాంగ్రెస్ నాయకులు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు జలకం శ్రీనివాస్ కూతురు ఇటీవల ప్రమాదం జరిగి గాయాలపాలై చికిత్స పొంది ఇంటికి రావడంతో కుటుంబాలను సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఆమో వెంట కా ంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మొగుళ్ళ అశోక్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖఱ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము, నర్కుటి గజానంద్, కాంగ్రెస్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, ధరావత్ సోమన్న, గంజి దేవేందర్ రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, ధర్మారపు మహేందర్, వెంకన్న యాదవ్, రాజేష్ యాదవ్, అభిరాం నాయక్, జలగం వెంకన్న, సాయిమల్లు, ఎనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులు సీజ్

నర్సింహులపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అక్రమ ఇసుక రవాణపై రెవిన్యు అధికారులు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహిం చినట్లు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. శుక్రవారం విలేకరు లతో మాట్లాడుతూ....బొజ్జన్నపేట గ్రామంలో అక్రమంగా ఇసుక డంపులున్నాయనే సమాచారం మేరకు దాడులు నిర్వహించగా 5ట్రాక్టర్ల ఇసుకతోపాటు ఓక్క ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ఐ అఖిల్, పోలీసులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి భర్త వెంకట్‌రెడ్డి మృతి

చిన్నగూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని జయ్యారం గ్రామంలో మండల మాజీ ఎంపిపి వల్లూరి పద్మ భర్త, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లూరి వెంకట్‌రెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో మండలకేంద్రంతో పాటు జయ్యారం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. అందరికి సుపరిచితుడు, ఆపదలో ఆదుకునే వ్యక్తి మరణించడంతో గ్రామ ప్రజలు కన్నీటిపర్యాంతం అయ్యారు. ప్రముఖులు వెంకట్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజి ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నవీన్‌రావు, జిల్లా, మండల రాజకీయ ప్రముఖులు వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## హామిలను అమలు చేయాలి : సిపిఎం

చిన్నగూడూరు, సెప్టెంబర్27, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గుండంరాజుపల్లిలో ఏర్పాటు చేసిన మహాసభలో వారు మాట్లాడుతూ ఇల్లులేని పేదలకు ఇళ్ల ఇస్తామని, జన్‌దన్ ఖాతాలో 15లక్షల రూపాయలు వేస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు పూర్తయినా ఇచ్చిన హామిలను అమలు చేయలేదన్నారు. నిరంతరం ఎర్రజెండా ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. అలువాల వీరన్న, గునిగంటి మోహన్, సుధాకర్, లింగయ్య, వీరన్న, తిరుపతయ్య, మల్లయ్య, వెంకటయ్య, వెంకన్న, రాములు, వీరన్న, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# సంఘ సభ్యులకు సేవలందించడమే లక్ష్యం

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త




ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఏసిఎస్)లో సభ్యులుగా ఉన్న రైతులకు సేవలందించడమే తమ పాలకవర్గ లక్ష్యమని గూడూరు పిఏసిఎస్ చైర్మన్ చల్లా లింగారెడ్డి అన్నారు. పిఏసిఎస్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. వానాకాలం, యాసంగి సీజన్లలో సంఘ పరిధిలోని రైతులకు సరిపడ ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు పంటల దిగుబడి సమయంలో కొనుగోలు కేంద్రాల ద్వారా మక్కజొన్న, వరి పంటలను ప్రభుత్వ మద్దతు ధరకు ఖరీదు చేయడం ద్వారా తమ సేవలను విస్తరించడం జరుగుతున్నదన్నారు. అదేవిధంగా సభ్యుడిగా ఉన్న అర్హుడైన ప్రతి రైతుకు పంట రుణాలు అందివ్వడం జరుగుతున్నదన్నారు. గతంలో చెన్నారావుపేట మండలంలోని పిఏసిఎస్‌ల పరిధిలో కొనసాగిన గుండెంగ, గాజులగట్టు, మదనాపురం గ్రామాలను కూడా గూడూరు పిఏసిఎస్‌కు విలీనం చేసినప్పటికీ ఆయా సంఘాల నుండి వారి వాటాధనం తమ సంఘానికి బదిలీ కాలేదని, అయినా కూడా పట్టేదారు పాస్‌పుస్తకం ఉన్న రైతులకు గూడూరు సొసైటీ ద్వారా ఈ సంవత్సరం రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి తీర్మానిస్తున్నట్లు ప్రకటించారు. సొసైటీ పరిధిలో ఇప్పటికే కొంతమంది రైతులకు సుమారు రూ.కోటి పంట రుణాలుగా అందజేయడం జరిగిందన్నారు. గూడూరు పిఏసిఎస్ పరిధిలో ప్రస్తుతం 6966 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని ఇందులో సంఘం నుండి 1286 మంది రుణాలు పొంది ఉన్నారని తెలిపారు. సభ్యుల వాటాధనంగా సంఘంలో రూ.1.64 కోట్లు ఉన్నాయన్నారు. అయితే ఇప్పటి వరకు రుణాలు తీసుకున్న రైతుల నుండి రావల్సిన బకాయిలు సమాఉరు 8.50 కోట్లు ఉన్నాయని, వాటిని సకాలంలో చెల్లించగలిగితే కొత్తవారికి అంతే వేగంగా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంఘ అభివృద్ధికి సభ్యులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ మహాజనసభలో వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు గుండెబోయిన మల్లేష్, డొనికెల యాకాంబ్రం, యాకుబ్‌పాషా, నలమాస యాకయ్య, కందిక సంతోష, తేజావత్ బాల్య, కత్తి కృష్ణ, ఎడ్ల రమేష్, సిఇఓ సిహెచ్ రాజేష్, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకుకూరలు సమృద్ధిగా తీసుకోవాలి

కేసముద్రం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



పోషకాహార లోపాన్ని అధిగమించడానికి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తమ ఆహారంలో ఆకు కూరలు సమృద్ధిగా తీసుకోవాలని తహసిల్దార్ దామోదర్ సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని పెనుగొండ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాలు, అన్న ప్రశాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఉదయశ్రీ, సూపర్‌వైజర్ విజయ, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, రాజమణి, పుష్పలీల, రామజ్యోతి, లలిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సి గ్రేడ్‌లో ఉన్న సంఘాన్ని ఏ గ్రేడ్ సంఘంగా తీర్చిదిద్దాము

### -ది విశాల సహకార సంఘం 70వ వార్షికోత్సవ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ది విశాల సహకార సంఘం 70వ మహాసభ వివిధ గ్రామల రైతులు పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘనకులు తిరుపతి నివేదికను రైతులకు సభ్యులకు వినిపించిన అనంతరం సంఘం అభివృద్ధి విషయాలపై అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. సంఘ సభ్యుల సహకారంతో సంఘాన్ని అభివృద్ధి లోకి నడిపామని సీ గ్రెడ్‌లో ఉన్న సంఘాన్ని ఏ గ్రేడ్‌కు అభివృద్ధి తీసుకొచ్చామని ఈ సందర్భంగా అన్నారు. సంఘంలో నిధుల దుర్వినియోగంపై, సంఘ సభ్యులు లేవనెత్తడంతో గోలి రాజేశ్వరరావు ట్రిబ్యునల్ కోర్టుకు వెళ్లగా సంఘం తరపు న్యాయవాదులు కోర్టుకు వెళ్లగా సంఘానికి అనుకూలంగా వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంఘంలో రైతులకు రూ.10,83,96,000 రుణాలు ఇచ్చి 95 శాతం రికవర్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మునిగడప శేషగిరి, ఉపాధ్యక్షులు లోకిన్ సూరయ్య, కాగితాల శ్రీనివాస్, పాతరబోయిన ఐలయ్య, ముప్పు మహేందర్, ఎడవల్లి సంధ్య, మేకల సమ్మక్క, మత్తూర్తి సమ్మయ్య, బరీదుల రాజిరెడ్డి, నాగిల్ల కృష్ణమూర్తి శర్మ, మండ పోశయ్య గౌడ్, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు ఇంద్ర సేనారెడ్డి, సంతాజి పిట్టల మహేందర్, ఎడ్ల మహేందర్ రెడ్డి, గుండా ప్రతాపరెడ్డి, కడారి రవి, కుడితాడి చిరంజీవి, హింగే శ్రీకాంత్, బోయినపల్లి దేవేందర్‌రావు, చెవుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయ సేవా కమిటి వితరణ వినికిడి యంత్రాలు, వీల్ చైర్ అందజేత

గంగారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన కోదండ రామాలయ సేవా కమిటి తన నిరంతర సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మరికొన్ని కార్యక్రమాలు చేపట్టింది. బదిరులకు వినికిడి యంత్రాలు, దివ్యాంగురాలికి వీల్‌చైర్ పంపిణి చేసింది. ఈమేరకు సేవా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చింతగూడెం గ్రామానికి చెందిన ఇర్ప లత, ఇర్ప వెంకటయ్యలకు వినికిడి యంత్రాలను అందజేయగా అదే గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఈసం లతకు వీల్‌చైర్ అందజేసారు. ఆ గ్రామానికి చెందిన దనసరి ఎర్రయ్య ఇటీవల మృతి చెందగా సేవాకమిటి ప్రతినిధులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ సైప సురేష్, వైస్ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసి ఈసం రమ, మాజీ సర్పంచ్‌లు ఇర్ప సూరయ్య, ఇస్లావత్ బాలకృష్ణ, గొగ్గెల సుగుణ, లక్ష్మయ్య, కమిటీ సభ్యులు రవి, వినయ్, పవన్‌కల్యాణ్, ప్రభాకర్, శ్రీను, హరికృష్ణ, సంతోష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## అనాధకు సీపీ, ఏసీపీ, సీఐ, ఎస్సై సహకారముతో ఇల్లు నిర్మాణం

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని ఇంద్ర నగర్ గ్రామములో ఉన్న గ్రామస్తురాలు గొర్రె మార్తమ్మ భర్త పోచయ్య(60) అనాడు 2022వ సంవత్సరంలో అన్ని ఉన్న దిన స్థితిలో మర్తమ్మ బస్టాండ్ ఆవరణలో ఒంటరిగా ఉన్న మార్తమ్మపై వార్తలో వచ్చిన కథనాలకు స్పందించిన అప్పటి సీఐ శ్రీనివాస్, ఎస్సై పరమేశ్వర్ ఆధ్వర్యంలో మార్ధమ్మకు కొంతమంది గ్రామస్తులు చందాలు ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఇల్లు , పవర్ సప్లై మొదలగు వాటితో పాటు డోర్లు ఏర్పాటు చేసిన సీఐ ఎస్సై స్వంత ఖర్చులతో డొర్లు కిటికీలు తెప్పించారు. అలాగే మర్తమ్మకు కొంత ఖర్చుల కింద డబ్బులు ఇవ్వగా మిగితా రూ.1,50,000ను ముల్కనూర్ ఎస్బిఐలో డిపాజిట్ చెయ్యగా వాటిని ఇప్పటికీ ఆమెకు తీసుకోక రాక తినడానికి తిండి లేక అవస్థలు పడుచున్నారని గ్రామ్తులు ఆంబాల రాజు, యూత్ అధ్యక్షులు సందేలా నరేష్, గొర్రె శ్రీకాంత్ మీడియాకు వివరించారు.. ఆమెకు ఇప్పటికీ కొంత వరకు గ్రామస్తుల సహాయంతో ఆహారం కొంత సహాయం చేస్తున్నప్పటికీ ఆరోగ్యము క్షీణిస్తుందని, డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, డిపాజిట్ చేయించిన సంబంధిత అధికారులు స్థానిక సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజకుమార్, బ్యాంకులో ఉన్న డబ్బులను కొంత మార్ధమ్మకు ఇప్పించే సహాయం చెయ్యాలని గ్రామస్థులు వేడుకున్నారు.




## నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురి చేయవద్దు

### తాజా మాజీ సర్పంచ్ భట్టు శ్రీను

కేసముద్రం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతి పరిధిలో నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేసారని అధికారులు ఆరోపిస్తూ ప్రజలకు నోటీసులు జారీ చేయడం సరైంది కాదని ఆ గ్రామపంచాయతి తాజామాజీ సర్పంచ్ భట్టు శ్రీను అన్నారు. ఆ నిర్మాణాల్లో 40 సంవత్సరాలుగా నివాసముంటున్న వారిని ఈ విధంగా ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. కేసముద్రం స్టేషన్‌లోని కట్టు కాలువ, మార్కెట్ రోడ్డు, సంతోష్‌నగర్‌కాలనీ, అంబేడ్కర్ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు ప్రాంతాల్లోని సుమారు 400 గృహాల వారికి గ్రామపంచాయతి అధికారులు నోటీసులు జారీ చేసి వారిని భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. గత 40 సంవత్సరాలుగా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు ఇళ్లు, షాపులు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారన్నారు. గతంలో కొంతమంది సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే ఈ నాలాల ఆక్రమణ జరిగిందని, ఇప్పుడు వారే తిరిగి ఆ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసేందుకు అధికారులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణల తొలిగింపు చేపడితే నిరుపేద కుటుంబాలకు చెందిన దాదాపు 2 వేల మంది తమ ఇళ్లు, షాపులు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేసారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి నష్టం జరిగే విధంగా కొంతమంది ఇలాంటి వివాదాలకు తెర లేపుతున్నారన్నారు. పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. అధికారులు జారీ చేసిన నోటీసులను వెంటనే వెనక్కు తీసుకోవాలని లేకుంటే నిరుపేద ప్రజలతో ప్రజా ఉద్యమాలు చేసేందుకు కూడా వెనుకాడబోమని శ్రీను అన్నారు.

## అటవీ సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

గూడూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ములుగు జిల్లా తాడ్వాయి మండలం దామరవాయి అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ సిబ్బందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన దుండగులను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిలాన్ల ప్రధాన కార్యదర్శి విక్రమ్‌కుమార్ డిమాండ్ చేసారు. అటవీ సిబ్బందిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అటవీ భూములను అక్రమంగా జెసిబిలతో చదను చేస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లి ఆ పనులను నిరోధించిన ఎఫ్ఎస్ఓ వినోద్, ఎఫ్‌బిఓ శరత్‌లపై తీవ్రంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. తరచుగా దాడులు జరుగుతున్నప్పటికీ అటవీ ఉద్యోగులు ఎక్కడకూడా వెనకడుగు వేయకుండా విధినిర్వహణను సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని, ఇలాంటి సంఘటనల వల్ల సిబ్బంది ఆత్యమస్థైర్యం కోల్పోయే పరిస్థితి వస్తున్నదన్నారు. భవిష్యత్తులో అటవీ సిబ్బందిపై ఎలాంటి దాడులు జరగకుండా చూసుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అటవీఉద్యోగులకు ఆత్మరక్షణ కొరకు ప్రభుత్వం ఆయుధాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణు, కార్యదర్శులు రమేష్, కవిత, కోషాధికారి సత్యం పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ విద్యాలయము సందర్శించిన ఆర్కే వెంకటేష్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల కార్ వెంకటేష్, కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ అనిత దేవితో మాట్లాడారు. కేజీబీవీ పాఠశాల సంబంధించిన అధ్యాప ˇకులతో మాట్లాడి విద్యార్థుల పట్ల అవగాహన విశాలపై మాట్లాడారు. ఇంటర్ విద్యార్థుల యొక్క బిల్డింగ్ సాంక్షన్ 2.50 కోట్ల నిధులను అతి త్వరగా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి సాంక్షన్ అయ్యే విధంగా చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సికెఎం కళాశాలలో ప్రపంచ పర్యాటక వేడుకలు




ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** వరంగల్ దేశాయ్‌పేట్‌లోని సికెఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో యువ టూరిజం క్లబ్, ఎన్‌సిసి, సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైటిసి, ఎన్‌సిసి క్యాడెట్లు ఖిలా వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో విశిష్ట అతిథిగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్‌లో గ్రంథ పాలకులు ఎస్.అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ అధికారి డాక్టర్ పిఆర్.వంశీ మోహన్ మాట్లాడుతూ పర్యాటక రంగంలో టూరిస్టు గైడ్లు, ట్రావెల్ ఏజెన్సీ, హాస్పిటల్ మేనేజ్‌మెంట్ తదితర రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులు ద్వారా ఎంతో ఆదాయం సమకూరుతోందని తెలిపారు. వరంగల్‌లో ఎన్నో చారిత్రక పర్యాటక ప్రదేశాలపై అవగాహన కల్పించేందుకు రోడ్‌షోలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత గురించి విద్యార్థులు రిపోర్టులను రూపొందించి వివిరంచారు. అనంతరం సికెఎం కళాశాల హెరిటేజ్ క్లబ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జికె, రాత పరీక్షలో గెలుపొందిన విద్యార్థులు లిఖిత, అఖిల, ప్రత్యూషలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాటనీ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కె.ఎల్‌వి. వరప్రసాదరావు, పర్యాటక దినోత్సవం కోఆర్డినేటర్ కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, కన్వీనర్ డాక్టర్ ఏ.హరిబాబు, కో కన్వీనర్లు టి.రాజేష్, డాక్టర్ ఎం.అంజయ్య, అధ్యాపకులు డాక్టర్ స్రవంతి, ప్రకాశం, జి.ప్రేమ్ కుమార్, సూరిటెండెంట్ జిస్పాట్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుజ్జ శ్యాంసుందర్ రావును సన్మానించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన గుజ్జ శ్యాంసుందర్ రావును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాదులో ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా సీడీ చైర్మన్ మాట్లాడారు. సీడ్స్ మెన్ అసోసియేషన్, హైదరాబాద్‌లో 29వ జనరల్ బాడీ మీటింగ్‌లో గత 8 సంవత్సరాల నుండి మన బ్రీడర్ సీడ్‌ని ప్రొడక్షన్ చేస్తూ మంచి బ్రీడర్ సీడ్‌ని అందించినందుకు గాను సీడ్స్ మెన్ అసోసియేషన్ వారి నుండి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మన సంఘ సభ్యుడు అయిన గుజ్జ శ్యాం సుందర్ రావును ఉత్తమ బ్రీడర్ సీడు ఫార్మర్ అవార్డు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవసాయ అధికారులు సంగ శ్రీనివాస్, బోయినపల్లి స్వామి రావు, సీడ్ యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన ఎంపి కడియం కావ్య**

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్‌బాపూజీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 109వ జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎంపీ డా.కడియం కావ్య బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎంపీ కావ్య మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో కీలక భూమికి పోషించి రాజకీయ నాయకుడిగానే కాదు. రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తి పొంది చరిత్ర పుటల్లో స్వయం కృషితో తన పేరును లిఖించుకున్న గొప్ప ప్రజ్ఞాశాలి ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ అని అన్నారు. అధికారులు, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి

**- జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**మహబూబాబాద్,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని కృషిచేసిన నాయకుడు కొండా లక్ష్మణ్‌బాపూజి అని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. శుక్రవారం వారి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్ధాలుగా అలుపెరుగని కృషిచేశారని దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్‌బాపూజి అని కొనియాడారు. 1952లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభ డిప్యూటి స్పీకర్‌గా, పలు శాఖల్లో మంత్రిపదవులు చేపట్టి ప్రజలకు సేవలందించారన్నారు. 1969లో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో కీలకభూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి విజయ్ ప్రతాప్, సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీనివాసరావు, ఆర్‌ఐలు అనిల్,



నాగేశ్వర్‌రావు, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, ఐటిసెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** ఆయా పంటలకు సంబంధించిన సాగు విషయంలో స్థానిక వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి అనురాధ పేర్కొన్నారు. మండలంలోని శుక్రవారం ఆసరవెల్లి గ్రామ సమీపంలో గల వివిధ పంటల వ్యవసాయ క్షేత్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానా కాలం పంటల్లో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆశించే చీడ పీడల నివారణకు తీసుకునే చర్యల పట్ల రైతులు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకొని వారు సూచించిన సస్యరక్షణ చర్యలను చేపట్టాలని, ఆమె రైతులను కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వరి, పత్తి ఇతర పంటలకు వచ్చే వైరస్ తెగులు, అనేక సమస్యలపై తగు సూచనలను చేయడంపై ఏయే మందులను వాడాలో ఆమె సూచించారు. వీరి వెంట



స్థానిక ఇంచార్జి మండల వ్యవసాయాధికారి ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నివాళ్లర్పించిన కలెక్టర్ డాక్టర్ సత్యశారద**



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతిని పురస్కరించుకుని బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వరంగల్, కొత్తవాడ జంక్షన్ వద్ద బాపూజీ విగ్రహానికి వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, దిడ్డి కుమార స్వామి, అధికారులు, ఇన్స్‌పెక్టర్ తుమ్మ గోపి, తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాబపూజీ జయంతి వేడుకలు

**నివాళ్లర్పించిన అదనపు కమిషనర్, అధికారులు**



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.రాజేందర్ రెడ్డితో పాటు వివిధ విభాగాల అధికారులు, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, హెచ్‌ఓ రమేష్, ఇన్‌ఛార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, టిపిఆర్‌ఓ కోలా రాజేష్, కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, జెఏఓ సరిత, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ**



**మహబూబాబాద్,సెప్టెంబర్27,ప్రభాతవార్త:** జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను క్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ సూచించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్, భూతగాదా, మోటారు వెహికిల్ యాక్సిడెంట్, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంక్‌చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటి, చిట్‌ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్‌చోరి, ట్రాఫిక్ ఈచలాన్ కేసులు ఇతర రాజీ పడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాజీపడదగు క్షిదారులు తమతమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి రాజీకుదుర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించాలని తెలిపారు. ఇప్పటికే పోలీస్ అధికారులు, న్యాయవాదులతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా గుర్తించబడిన కేసులలో మొత్తం పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లోక్ అదాలత్‌ను వినియోగించుకోవడంలో సందేహాలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందాలని సూచించారు.